# విద్యార్థి వెలుగు

Volume II-Issue VII

July 2019

## రండి! ప్రార్థన చేద్దాం






– సంపాదకీయం

# విశ్వాసం

"నా చుట్టూ పదహారు మంది సైనికులున్నారు. నాలుగు గోడల మధ్య బందీగా ఉన్నాను. నా స్నేహితుణ్ణి అతి దారుణంగా చంపారు. పరిస్థితులు ఇనుప ఊచలంత కఠినంగా ఉన్నాయి. పండుగ దినాలు... అవే అడ్డం... నన్ను ప్రజల ముందుకు తీసుకురావడానికి. ఎందుకో తెలుసా... నాకు విధించే మరణశిక్ష వారికి సంతోషాన్నిస్తుందట. నా చేతులకు వేసిన ఇనుప సంకెళ్ళు శారీరకంగా నన్ను బంధించాయి. బాధిస్తున్నాయి కూడా. నాకు కుడి ఎడమ వైపుల సైనికులు... చెరసాల ద్వారం వద్ద కూడా సైనికులే... అలసిపోయాను, నిద్రలోకి జారుకున్నాను. ఎవరో లెమ్మన్నారు. ఉలిక్కిపడి లేచాను. నా చేతుల నుండి ఇనుప సంకెళ్ళు జారిపోయాయి. గొప్ప వెలుగును చూస్తున్నాను... తాను చెప్పినట్టుగా నడుము కట్టుకుని, చెప్పులు తొడుగుకొని పై వస్త్రాన్ని వేసుకొని ఆ వ్యక్తిని అనుసరిస్తున్నాను. జైలు గోడల నుండి బయటపడ్డాను. నడుస్తున్నాను.. ఇనుప గేటు తెరుచుకుంది. నడుస్తున్నాను... నడుస్తున్నాను. మరియ ఇంటికి వెళ్లామని త్వరత్వరగా అడుగులు వేసుకుంటూ వెళ్ళాను. లోపలి నుండి ఇంటి తలుపు గడియ పెట్టి ఉంది. లోపల అనేకమంది ప్రార్థన చేస్తున్నారు. తలుపు తట్టాను. రోదె వచ్చింది.. మర్లా పరుగెత్తుకుంటూ లోపలికి వెళ్ళి నేను వచ్చానని వారికి చెప్పింది. నమ్మలేదు... బయటకు వచ్చారు... నన్ను చూచి విభ్రాంతి పొందారు..." ఈ సంఘటన క్రీ.శ. 44లో జరిగింది. అతి కిరాతకంగా చంపబడవలసిన వ్యక్తి ప్రార్థన ద్వారా విడిపించబడ్డాడు. మెట్రో దినాల్లో, గ్లోబల్ విలేజ్‌లో ఇది సాధ్యపడుతుందా ! సాధ్యపడినా దాన్ని అర్థం చేసుకొని, నమ్మే మనుషులు ఈ హైటెక్ జెనరేషన్‌లో ఉన్నారా! ప్రార్థన ద్వారా జవాబు పొందడానికి విశ్వాసం ఎంత అవసరం!

యుఇయస్ఐ ప్రారంభదినాలలో విశ్వాసంతో ప్రార్థించి జవాబు పొందారు. ఈ దినాల్లో కూడా అదే విశ్వాసంతో ప్రార్థించి నేడు కూడా జవాబు పొందుతున్నాము. ఆయన మారని మార్పు లేని దేవుడు. ఆయన అబ్రాహాము దేవుడు, ఇస్సాకు దేవుడు, యాకోబు దేవుడు, నీ దేవుడు, నా దేవుడు. ఆయన కేరాఫ్ అడ్రస్ నువ్వు, నేను. అందుకే ఆయన తాను వారి దేవుడనని అంటాడు.

లివింగ్ రూమ్‌లో ఓ ప్రొఫెసర్, వంటగదిలో వంటమనిషి ప్రార్థిస్తున్నారు. అతిథులు వచ్చే సమయమయింది. వంటగదిలో సరుకులు నిండుకున్నాయి. విశ్వాసంతో ఇద్దరు వ్యక్తులు ప్రార్థిస్తున్నారు. ఇంతలో వంటగది వెనుకవైపు పెద్ద శబ్దం వినిపించింది. ప్రొఫెసర్ వెళ్ళి ఆశ్చర్యపోయి చూచాడు. పెద్ద చేప... ఆ రోజుకు సమృద్ధిగా ఆహారాన్ని దేవుడు పంపించాడు. ఆ ప్రొఫెసర్ హన్నింగ్‌టన్ ఈనాక్. యుఇయస్ఐ ఆవిర్భావంలో దేవుడు వాడుకున్న వ్యక్తి. మన పయనీర్స్ జీవితాలలోని విశ్వాసంతో కూడిన ప్రార్థనలకు, జవాబులకు ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు.

మనం మన జీవితాలలో సహితం విశ్వాస సహితమైన ఆ ప్రార్థనా అనుభవాన్ని కలిగి ఉండడం ఎంతో అవసరం.

ఈ 21వ శతాబ్దంలో కూడా విశ్వాసహితమైన ప్రార్థనకు పొందిన జవాబులకు, ఎన్నో తార్కాణాలు ఉన్నాయి. మన తెలంగాణ రాష్ట్ర స్టడీ సెంటర్ కోసం మనం, మనకు ముందున్న వారు ఎంతో విశ్వాసంతో ప్రార్థించారు. ప్రార్థనల ఫలితంగా దేవుడు స్థలాన్నిచ్చాడు. మొదటి విడత భవన సముదాయ నిర్మాణం కోసం వనరులనిచ్చాడు, ప్రహరీ నిర్మాణం కోసం, నీటి వసతి కోసం మనం ప్రార్థన చేసినప్పుడు ఆయన మన అవసరాన్ని తీర్చాడు. రెండవ విడత భవన సముదాయ నిర్మాణంలో ఇప్పటి వరకు అవసరాలన్నీ తీరుస్తూ మన విశ్వాసాన్ని ఘనపరిచాడు. ఆయన నమ్మదగిన దేవుడుగా మన మధ్య నివసించడానికి, మన ప్రార్థనలు ఆలకించడానికి సిద్ధంగా ఉన్నాడు. విశ్వాస సహిత ప్రార్థనలకు జవాబులు ఇంకా తాజాగా ఉండగా మన తరంలో ఆ విశ్వాసాన్ని ఆచరణలోనికి తెచ్చుకుందాం.

విశ్వాసమును బట్టి... మృతతుల్యుడైన ఆయొకని నుండి, సంఖ్యకు ఆకాశ నక్షత్రముల వలెను, సముద్ర తీరమందలి లెక్కింప శక్యము కాని యిసుక వలెను సంతానము కలిగెను. – హెబ్రీ 11:12

– యం. విజయ్ ప్రసాద్

July 2019
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# contents

1. రండి ప్రార్థన చేద్దాం 4
2. Four Dimensions of Prayer 7
3. Family Altar 10
4. Student Testimony 13
5. పుస్తక పరిచయము 14
6. నలుగురు మిత్రులు 16
7. ప్రార్థనాంశాలు 17
8. గద్వాల్ విజయగాథ 20
9. ప్రార్థన రహస్యం 21
10. పార్థనా వీరుడు–జాన్ నెల్సన్ హైడ్ 22
11. వ్యక్తిగత బైబిల్ పఠనము 24
12. జవాబు రాని ప్రార్థనలు–కారణాలు 26

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform to the office after deposit to
Ph. 7386598974/ 8074042465

**August: Church, September: Vision and Owning the Ministry, October:Mind Matters November: Spritual Wareface December: Incornation**

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com

## 5th UESI-TS Formation Day
### Celebrations of God's Faithfulness



ఐదవ యుఇయస్ఐ - టియస్ ఆవిర్భావదినోత్సవమును తేది11-07-2019న ఆనందోత్సహాలతో కృతజ్ఞతా పూర్వకముగా రాష్ట్రంలోని ఇయు, ఇజిఎఫ్‌లు జరుపుకున్నారు. ఈ కార్యక్రమములలో భాగంగా యుఇయస్ఐ - టియస్ అధ్యక్షులు సహో. యన్. సునీల్ కుమార్ గారి గృహంలో రాష్ట్ర నాయకులు సమావేశమై నాలుగు సంవత్సరాలు తన కాపుదలలో కాచి ఐదవ సంవత్సరంలో ప్రవేశపెట్టిన దేవుని నమ్మకత్వాన్ని జ్ఞాపకం చేసుకొని దేవుని స్తుతించారు. ఈ కార్యక్రమంలో సహో. టి.బి. ఫ్రాంక్లిన్ గారు యెహోషువా గ్రంథం నుండి దేవుని వాగ్దానములు జ్ఞాపకం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సహో. సి.హెచ్. మోషే బాబు, అధ్యక్షులు, యుఇయస్ఐ–టియస్ పబ్లికేషన్ ట్రస్ట్ గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమమును రాష్ట్ర కార్యదర్శి సహో. సుధీర్ కుమార్ గడ్డం నిర్వహించగా గ్రాడ్యుయేట్ హెల్పర్లు, స్టాఫ్ పాల్గొన్నారు.





# రండి! ప్రార్థన చేద్దాం

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న కాలమది. అడాల్ఫ్ హిట్లర్ ప్రపంచ విజేత కావడానికి కొద్ది దూరంలో ఉన్నాడు. జర్మనీ సైన్యం ఐరోపా ఖండంలోని రాజ్యాలను జయిస్తూ దూసుకుపోతోంది. 1940 మే నెలలో బ్రిటిష్ సైన్యం, దాని మిత్రపక్షాలు ఫ్రాన్స్ దేశపు ఉత్తర భాగములోనున్న డన్‌కిర్క్ ఓడరేవు ప్రాంతమునుండి జర్మనీ సైన్యాన్ని ఎదిరించుటకు సన్నాహాలు చేస్తున్నారు. అదే సమయంలో జర్మనీ సైన్యం, బ్రిటిష్ సైన్యాన్ని మూడు వైపులనుండి ముట్టడించింది. నాలుగోవైపు సముద్రం. పారిపోయే అవకాశం కూడా లేని విధంగా జర్మనీ సైన్యంచే బ్రిటిష్ సైన్యం దిగ్బంధం చేయబడింది. దిక్కు తోచని స్థితి. అలాంటి విషమ పరిస్థితిలో చేసేదేమీ లేక అప్పటి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ మన 3 లక్షల సైన్యం జర్మనీ సైన్యం చేతిలో పట్టుబడవచ్చు లేదా చంపబడవచ్చు అనే సమాచారాన్ని మీడియా వారికి ఇవ్వడానికి సిద్ధపడుతున్నాడు. అదే సమయంలో అప్పటి బ్రిటిష్ రాజు King George VI, రండి ప్రార్థన చేద్దాం, అని జాతీయ ప్రార్థనా దినాన్ని (National Prayer Day) ప్రకటించాడు. ప్రజలంతా సంఘాల ముందు క్యూ కట్టి ప్రార్థింప మొదలుపెట్టారు. ఎవ్వరూ తలంచని విధంగా, 'మూడు రోజులు యుద్ధాన్ని ఆపండి' అని హిట్లర్ జర్మనీ సైన్యాన్ని ఆదేశించాడు. విజయోత్సాహంతో ముందుకు దూసుకుపోతున్న జర్మనీ సైన్యాధ్యక్షులకు ఏమీ అర్థంకాలేదు. హిట్లర్ ఆదేశానుసారంగా యుద్ధాన్ని మూడు రోజులు ఆపేశారు. ఒక ప్రక్కన ఉన్న సముద్రము అసాధారణ రీతిలో నిమ్మళించగా, అదనంగా వచ్చిన 800 బ్రిటిష్ నౌకలు, దిగ్బంధంలో ఉన్న మూడు లక్షలమంది బ్రిటిష్ సైనికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. ఎంత గొప్ప అద్భుతం! ప్రార్థనలకు జవాబుగా ప్రభువు ఈ అద్భుతాన్ని చేశారు. దీనినే 'డన్‌కిర్క్ అద్భుతం' అంటారు. ఆ సంఘటన జరిగిన నాటి నుంచి హిట్లర్ ఓడిపోవటం ప్రారంభమై, రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. ఈ సంఘటన ద్వారా యుద్ధాలను ఆపగల ప్రభావం ప్రార్థనకు, ప్రార్థనలకు జవాబునిచ్చే దేవుని హస్తంలో ఉన్నదనే సత్యం ఇట్టే మనం అర్థం చేసుకోవచ్చు. ఈ సత్యం గ్రహించిన దావీదు మహారాజు "ప్రార్థన ఆలకించువాడా! సర్వశరీరులు నీ యొద్దకు వచ్చెదరు" అని ప్రార్థించాడు. మనం కూడా ప్రార్థనా ప్రభావాన్ని ఎరిగి, ఆచరణాత్మక అనుభవంలోనికి ఎదిగే విధంగా కొన్ని అనుభవ సాక్ష్యాలను చూద్దాం.

దేవుడు జవాబు ఇచ్చేవరకు ఇతరుల క్షేమము, వారి అవసరాలు మరియు ఆత్మరక్షణ కొరకు ప్రార్థన చేయాలనే బలమైన ప్రేరణను ప్రార్థనాభారం (Prayer Burden) అంటాం. ఈ ప్రార్థనా భారం కలిగి ప్రార్థనచేసిజవాబులు పొంది, సమాజాన్ని ప్రభువు కొరకు ఎలా గెలిచారో, ప్రార్థనా ప్రభావ ఫలితాలను కొన్నింటిని చూద్దాం.

అబ్రాహాము తన బిడ్డల క్షేమం కొరకు, తన ఇంట పుట్టి, లోతును విడిపించిన 318 వీరులకొరకు ప్రార్థన చేయటమేకాక వారికి ప్రార్థన అవసరాన్ని నేర్పించాడు. విశ్వాసులకు తండ్రిగా మొదట తన గృహాన్ని ప్రార్థనా గృహంగా తీర్చిదిద్దుకున్నాడు. ప్రార్థనల ద్వారా నిరంతరం దేవునితో సంబంధం కలిగియుండబట్టే దేవుడు అబ్రాహామును తన స్నేహితునిగా పిలుచుకోవటానికి ఇష్టపడ్డాడు. యోబు కూడా నిత్యము తన బిడ్డల కొరకు దహన బలి, ప్రార్థనలు అర్పించినాడు. రండి! ప్రార్థనా గృహాలను ఏర్పరచుకొని మన బిడ్డల రక్షణ, సంరక్షణ కొరకు ప్రార్థన చేద్దాం (ఆది 18:19; 14:14).

మోషే ఆరు లక్షల పాదచారులను అరణ్య మార్గమున 40 ఏండ్లు నడిపించాడు. వారి ఆలనపాలన చూసుకున్నాడు. వారికి కావలసిన అహారపానీయాలు సమకూర్చుకున్నాడు. ఇశ్రాయేలీయులకు దశ, దిశ నిర్దేశించాడు. లోబడని ప్రజల కొరకు, వారి జీవిత మనుగడ

మరియు వారి అభివృద్ధి కొరకు నిత్యం ప్రార్థించాడు. వారి అరణ్య యాత్రలో సమస్యలెన్ని ఎదురైనా ప్రార్థన చేసి పరిష్కారం పొందుకునేవాడు. ఒక సందర్భంలో నీ గ్రంథంలో నుంచి నా పేరు తుడిచివేయుము అని తెగించి ఇశ్రాయేలీయుల కొరకు ప్రార్థించాడు. రండి ప్రార్థన చేద్దాం అని హెచ్చరించాడు. మోషేను పోలి ప్రార్థన చేద్దాం – తోటివారి జీవిత మనుగడ, అభివృద్ధి కొరకు (సంఖ్యా 11:21; 14:19; నిర్గమ 32:32).

సమూయేలు జీవించిన కాలంలో ప్రతివాడును తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ వచ్చాడు. దేవుని యెడల భయం బొత్తిగా లేదు. సమాజంలో నీతి న్యాయాలు అడుగంటాయి. ఆ పరిస్థితులలో తాను వారి నిమిత్తం ప్రార్థన చేయకపోతే పాపం చేసినట్లు భావించి, ప్రజల కొరకు ప్రార్థించాడు. మిస్పాకు రండి, ప్రార్థన చేస్తాను. మనమంతా ప్రార్థన చేద్దాం అని చెప్పి ప్రజలందరు ప్రార్థన ప్రభావాన్ని గుర్తించేలా చేశాడు. గనుక – రండి, ప్రార్థన చేద్దాం. ప్రజలు నీతి, న్యాయాలను, చట్టాన్ని గౌరవించేలా, ఆజ్ఞలను పాటించేలా (1 సమూ 7:5,9; 12:23).

రాజులైన దావీదు, ఆసా, హిజ్కియా మొదలైన వారు ప్రార్థించుట ద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందించారు. శత్రురాజులు యుద్ధానికి వచ్చినప్పుడు 'రండి ప్రార్థన చేద్దాం' అని రాజులు మొదలు సామాన్యుల వరకు యెహోవా సన్నిధికి వెళ్ళి ప్రార్థించి, విజయాలు సాధించారు. రండి ప్రార్థన చేద్దాం. దేశంలో మంత్రులు, అధికారులు మంచి పరిపాలన అందించే విధంగా.

యెషయా, యిర్మియా మొదలైన ప్రవక్తలు దేవుడు వారికి బయలుపరచినవి ప్రజలకు తెలియజేస్తూ దివారాత్రులు ఏడ్చి, ప్రలాపించి ప్రార్థించేవారు. ప్రజలను దేవుని తట్టు తిరగమని హెచ్చరిస్తూ తల జలమయముగాను, కన్ను కన్నీటి ఊటగాను మారేంతగా ప్రార్థించారు. రండి! ప్రవక్తల వలె ప్రార్థన చేద్దాం. సాతాను చెరలోనున్న ప్రజల విడుదల, విమోచన కొరకు.

ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు, దానియేలు ప్రార్థనను ఆయుధంగా చేసుకొని పతనమైన జీవితాలను కట్టారు. కూల్చబడిన గోడలను తిరిగి నిర్మించారు. మరణపు కోరల్లో చిక్కుకున్న ప్రజానీకాన్ని రక్షించారు. జీవితంలో రాజీపడకుండా శరీరాలను అప్పగించి రాజ శాసనాలు రద్దు పరచబడేలా చేశారు. సమాజాన్ని సంస్కరించారు. వారు చేసిన ప్రార్థనలకు రాజులు, అధికారులు తలొగ్గేలా చేశారు. కాబట్టి – రండి! ప్రార్థన చేద్దాం. దేవుని ప్రజల కాపుదల, సంరక్షణ, సంస్కరణల కొరకు.

యేసయ్య ప్రతి విషయంలోను, అన్ని సందర్భాలలోను ఆరంభం నుంచి ఆఖరి వరకు చివరి శ్వాస విడిచేవరకు ప్రార్థించారు. యేసయ్య ప్రార్థనా జీవితాన్ని అర్థం చేసుకున్న కీ.శే. ఏ.బి. మాసిలామణిగారు "ఇల బ్రతుకంతయు ప్రార్థన ప్రభుయేసునకు" అని పాట వ్రాసి ఆయనను కీర్తించాడు. ఈ భువిలోనే కాదు, నేడు ఆ దివిలో కూడా ప్రస్తుతం మన కొరకు ప్రార్థన చేస్తున్నాడు యేసయ్య. శోధనలో ప్రవేశించకుండా మెలకువగా ఉండి ప్రార్థన చేయమని హెచ్చరించాడు. అవునా? గనుక – రండి ప్రార్థన చేద్దాం. సర్వమానవాళి రక్షణ పొందునట్లు.

యేసయ్య శిష్యులు భూలోకమును తలక్రిందులు చేసేవారిగా, అద్భుతాలు చేసే అపొస్తలులుగా, ప్రపంచపు నలుదిక్కులకు సువార్తను మోసుకెళ్ళిన వారిగా ప్రసిద్ధిచెందారు. వారి జీవిత రహస్యం ఒక్కటే – ప్రార్థన, ప్రార్థన, ప్రార్థన. ఎల్లప్పుడు విసుకక నిత్యం ప్రార్థించేవారు. వారు చేసిన కార్యాలు ప్రార్థనా కార్యాలే. మీ కోసం ప్రార్థిస్తున్నాం, మా కోసం కూడా ప్రార్థించండి అని ఉత్తరాలు వ్రాసేవారు. ప్రార్థనయే వారి నాడి, వేడి, వాడి. గనుక, రండి! మనం కూడి ప్రార్థన చేద్దాం. సువార్త నలుదిక్కులా ప్రచురించబడేలా.

మిషనెరీలు ఇతర దేశ మ్యాప్‌లను ముందుపెట్టుకొని, అక్కడి ప్రజల గురించి తెలుసుకొని ప్రార్థనా భారం కలిగి ప్రార్థించారు. డేవిడ్ బ్రైనార్డ్ 29 సంIIలకే చనిపోయినప్పటికీ ఆయన చేసిన ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు, తనకున్న మిషనెరీ మైండ్ అనేకులను ప్రభావితం చేసి ప్రపంచంలో మిషనెరీ ఉద్యమాన్ని తీసుకువచ్చింది. తన ప్రార్థనా జీవిత ఫలితంగా విలియంకేరీ, డేవిడ్ లివింగ్‌స్టన్, ఆండ్రూ ముర్రే, జిమ్ ఇలియట్‌లు మిషనెరీలుగా అనేక దేశాలకు వెళ్ళి సువార్త వెలుగును అందించారు. రండి! ప్రార్థన చేద్దాం. ప్రభువు నామమెరుగని ప్రజలు ప్రభువును ఎరుగునట్లుగా.

యుఇయస్ఐ సెల్‌గ్రూప్స్ ప్రతి హాస్టల్లో, కాలేజీల్లో ఏర్పడి, ఆ కాలేజీ విద్యార్థుల కొరకు ప్రార్థన చేసేవారు. విద్యార్థి పరిచర్య ప్రారంభ దినాల్లో ప్రతి ఒక్కరం హాస్టల్ టెర్రస్‌పైకి వెళ్ళి ప్రార్థించేవారం. సెల్‌గ్రూప్స్‌గా ఏర్పడి ప్రార్థనలు చేసిన తర్వాత బైబిల్ స్టడీలు ప్రారంభించేవారమని కీ.శే. దీనబంధుగారు చెప్పారు. విద్యార్థుల మధ్య జరుగుతున్న యుఇయస్ఐ ఉద్యమ రహస్యం ముమ్మాటికీ ప్రార్థనయే.

"Prayer for souls is our secrect service which has no popularity" (UESI hand book) కాబట్టి – రండి, ప్రార్థన చేద్దాం. క్రీస్తునామమెరిగిన, ఎరుగని విద్యార్థుల కొరకు.

ప్రార్థన వ్యక్తులను, సమాజాన్ని, దేశాన్ని ప్రభావితం చేస్తుందనుటకు ఉదాహరణగా కొన్ని సంఘటనలను మనం చూశాం. ఈ దృష్టాంతాలద్వారా మనము బోధను పొంది (రోమా 15:4) , బుద్ధి కలిగి (1 కొరిం 10:11) ప్రార్థన చేయుటకు ప్రోత్సహించబడగలమని నమ్ముచున్నాను. మన ముందున్న ఈ మాదిరిని అనుసరిస్తే అద్భుతాలను చూడగలము.

"ప్రార్థన – క్రైస్తవులు" అనే అంశంపై ఒక క్రైస్తవ సంస్థ చేసిన సర్వే వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

65% క్రైస్తవులు ప్రార్థన తప్పనిసరిగా మార్పుతీసుకు వస్తుంది అని భావించారు.

86% క్రైస్తవులు దేవుడు తప్పక ప్రార్థనను ఆలకించి జవాబు ఇస్తాడు అని భావించారు.

46% క్రైస్తవులు కష్టాల్లో ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు మాత్రమే వాస్తవంగా ప్రార్థిస్తామని చెప్పారు.

ఒక క్రైస్తవుడు సగటున రోజులో 5 నిమిషాలు వ్యక్తిగతంగా ప్రార్థిస్తాడని ఆ సర్వేలో తేలింది.

ఈ సర్వే ప్రకారం వాస్తవాన్ని గమనిస్తే మన ఆధ్యాత్మిక జీవిత అభివృద్ధి, ప్రభువు కొరకు విద్యార్థులను గెలుచుకోవడానికి ఐదు నిమిషాల ప్రార్థన సరిపోతుందా? ప్రశ్నించుకొందాం. ఒక క్రైస్తవ కౌన్సిలర్, '24 గంటలలో తొంభై ఐదు, 'పదిహేను నిమిషాలు' నీ కొరకు వాడుకొన్నప్పటికీ, ఒక 'పదిహేను నిమిషాలు' ప్రార్థించ మొదలుపెడితే, ఆత్మీయ జీవితంలో ఎదిగేకొద్ది ఎక్కువ సమయం ప్రార్థించగలవు' అని చెప్పారు. ఇది అనుభవపూర్వకమైన సలహా.

'ఓ ప్రార్థన, సుప్రార్థన నీ ప్రాభవంబు మరుతునా' అని పాట పాడుకోవటమే కాదు, మరువక ప్రతిదినం ప్రభువు పాదాల చెంతచేరి ప్రార్థిద్దాం. తోటివారిని కలుపుకొని 'రండి ప్రార్థన చేద్దాం' అని ప్రార్థించి ముందుకు సాగుదాం.

God's work is the work of prayer - EM Bounds

**– ఆర్. ప్రభుదాస్ (RPD),**
మాజీ యుఇయస్ఐ–ఎపి, అధ్యక్షులు, తెనాలి.

## UESI – TS State Missions Training Camp 2019



We praise God for our UESI – Telangana 4th State Missions Training Camp 2019 which was held from 1st to 8th May 2019 at the beautiful campus of Nazareth Mission School, Koutala, KM Asifabad (Adilabad) District. We thank each one of you for your consistent prayers and support for Missions Department and especially for SMTC. The main theme for the SMTC – 2019 **"I have made you a watchman…"** Ezekiel. 33:7. Mr. G Sudhir Kumar, State Secretary, UESI –TS, Hyderabad and Mr. R Billy, National Staff (Retd), Salem were the main speakers and staff and graduates were took practical talks for the camp. 26 delegates from Telangana and Andhra Pradesh attended the camp.

**Field Visit:** All the students, graduates and staff were went to field visit nearly 38Kms away from the camp site namely Gudem, we had a beautiful time of worship with local Church and we went two tribal hamlets in the hot summer, we took part in the street preaching and visited all the houses of that Gonda Tribe and shared the Gospel individually and prayed for every family of the Gonda Tribes that we came across, it was a moving time for all of us to see the Local pastor ministered to these tribes in the last 16 years so faithfully and sincerely.

God used His servants mightily and the delegates were inspired, obeyed His will and committed to do His will in their lives. And the decisions are as follows: Full Time Commitment: 4, Tent Making: 7, Missionary Students: 8 and Open for missions and local ministry: 7.

Yours in HIS Mission.
Yella Swamy Kathy, Secretary – Missions, UESI – TS.



# FOUR DIMENSIONS OF PRAYER

"Prayer is talking to God" the Sunday school teacher told us in our childhood. The Lord's prayer was memorized and faithfully recited. As we grew up ,we started realizing that it is much more than that .A sinful man realizing his need of a Saviour ,cries out to Jesus Christ and is saved. A holy and gracious God adopts him/her into His family as sons and daughters. He justifies, redeems, assures and gives His Holy Spirit as a deposit guaranteeing our inheritance (Eph 1:14). All this happens because of that simple, sincere prayer made on that day. How true and mind-boggling are these facts? God gives us the right to become His children (Jn 1:12) and authorizes us to call Him "FATHER". He establishes a covenant relationship with us and does not go back on any of His promises. **I can boldly say that relationships are foundational to Christianity, be it between God and man or among believers. No Christian lives in isolation.**

## 1. Nurturing Relationship with God:

Prayer sustains and enriches this relationship with God. Prayer can be verbal or non-verbal. In Ps 5:1-2 David says 'Give ear to my words…sighing…cries… for to you I pray. The word "cries" is compared to the agonized cry of a wounded animal. In the NT, it is very explicit in Rom 8:26.The Holy Spirit Himself intercedes for us with groans that words can't express. The great advantage is "the Spirit intercedes for the saints in accordance with God's will". Oh! What a blessed privilege! We have two heavenly advocates. The Holy Spirit on Earth and Jesus our High Priest in heaven who speaks to the Father in our defense.1 Jn 2:1

We must ensure that unbelief or sin do not block our prayers. We should be aware of entering the holy of holies and practice His presence. Priest Zechariah (Lk 1:20) was not spared because he did not believe God's word, standing in His presence. How are we exempted? If confession of sin does not come out of repentance, it is merely admission and not true confession. Our self-will is to be kept aside and let belief in God's promise take over. Mk 11:25 tells us not to hold anything against anyone. Reconcile first and then worship (Matt 5:24). The three acts of righteousness mentioned in Matt 6:1 are 1) Giving to the needy 2) PRAYER 3 )Fasting. All three are rewarded by God the Father, when they are done to please Him and not as hypocrites.

The best model for our prayers is the Lord Jesus Himself. In Heb 5:7 we read "He offered up prayers and petitions with loud cries and tears to the One who could save Him from death, and He was heard because of His reverent submission". As His disciples, how can we be different?

## 2. Seeking the guidance of the Holy Spirit:

The guidance of the Holy Spirit is a must as He is our Counsellor, it is He who shapes us into the likeness of Jesus and has the strategy for the Church. He is the Spirit of Truth and He will teach all things and will remind us of everything Jesus said. The record of whatever Jesus said on Earth and also through His apostles and prophets is in the Old and New Testaments. 2Pet 1:21 …but

men spoke from God as they were carried along by the Holy Spirit. He is the dynamo of the church and is the divine executive. He has the strategy for the spread of the Gospel .He gives gifts to His people according to His sovereign will and gives those gifted people to the church. He is the One who leads us into all Truth. He interprets Jesus Christ and His teachings to us and makes His presence real to us. **He is the Guide and the Bible is His Text Book.** The written Word is His base. The more you are conversant with the Word, the more He can guide you. If someone says God spoke to him in a vision or a dream, better ask him for the reference in the Bible. If there is none, then it must be a nightmare. Nothing bars God from speaking to you but it is always in accordance with the written Word. How blessed we are in having "the Word who became flesh as our Saviour and the Spirit as our Teacher "! You would have experienced while speaking or counselling or putting your thoughts on paper, a sudden voice or whisper is heard asking you to say or do something which was not in your original plan. It is His intervention and someone is going to benefit! While planning or preparing to speak or write, do it with your whole heart but while executing depend totally on the guidance of the Holy Spirit. In counselling someone, sometimes He reveals what is unsaid. The Book of Acts gives many incidents of His guidance. It is rightly called the Acts of the Holy Spirit. **The Christian life is an ongoing adventure.**

*If Indian colleges are to be won for Christ, UESI must play a major role.*

### 3. Participating in His ministry:

Prayer is our life line to God. The ministry is His work which He trusted and entrusted to us. It is not just what we do, but how we do also matters. A ministry saturated with prayer bears much fruit. All great men of God were men of prayer. Never allow criticism to creep into your ministry. It is the number one sin in the world .It often makes our prayers ineffective. **In fact, what prayer means to God, criticism is to Satan.** God saved us individually but He expects us to grow as a body (team) and serve Him. Apostle Paul is known as the greatest Christian and greatest missionary but he worked with a team. He himself prayed and sought prayer support of co-believers too. He planned and prayed. We find nearly hundred names of people in his letters with whom he worked. Read Romans 16th chapter to understand the friends he had. The adjectives he uses for them tells us something about the bond. Friends! the relationships we build here carry into eternity. Nurture your friendships! Paul had a great capacity for friendship and team work .Dr.Billy Graham (who is with the Lord now) was once asked about the secret of his success. He said there are three secrets i.e., Prayer. Prayer and Prayer .No doubt he accomplished much for God. He too had a good team.

There is definitely wear and tear in the ministry. The travels, the sacrifices, being away from home, missing home food, missing the company of your family etc., is part of the ministry .Great is going to be your reward! All progress is made outside the comfort zone. How are our prayers for the ministry? Did soul-winning take a back seat? Please remember follow-up is part of evangelism. Are we praying for the needs of the ministry? For the student world? We are evangelical and evangelistic. What we believe translates into action. Why are we not able to meet our financial needs? Why should the treasurer keep reminding us? He is the same God who helped our forefathers. He has not changed. Let us bring the fire back on the altar. **If Indian colleges are to be won for**

**Christ, UESI must play a major role.** The country is ripe for harvest. Let us maintain right relationship with God and the fellowship and then proceed to do the ministry prayerfully. We can do it! We will!

### 4. Practising in our lives:

In 1 Cor 12:4-6 Paul mentions different kinds of gifts, service and working. Even our colleges and work places are mission fields. As John Wesley said "the world is my parish "we have a vast area to influence. We work, study, witness, do household chores, travel and generally do whatever is needed for living. Whatever activity we take up, be it thought, word or deed, the common denominator is holiness. "It is God's will that you should be sanctified... 1 Thes 4:3" **Holiness is the hallmark of a Christian. In our day to day life we witness more with our lives than lips.** The saying that " your life speaks much louder than your lips" is true. Let our words and deeds match. Nothing is too small or big to ask God. Our loving Father in heaven wants to involve in the smallest matters like a child asking for orange juice near a check-post. In our family, we have prayed for a faithful servant maid, more energy to study and to do manual work .Br.Bakht Singh once prayed whether to take shave or not. Of course, now a days this prayer might look silly to some. Praying anywhere, anytime is welcome as long as there is that proper attitude of practising God's presence. Nehemiah prayed in Neh 2;4 in the presence of the king while handing the wine cup. How? It is a telegram prayer. He was in the habit of praying earnestly. The first chapter gives us a glimpse of his prayer life. He was in talking terms with God. **We can say he had a hot line to God.** God accepted that prayer. For Daniel prayer was an integral part of his life. Paul and Silas were praying and singing in the prison. When we bend our heads in prayer to say grace in a restaurant, we are conveying something. Once when I was travelling to Nellore, I opened the Bible and started reading. It was not a mobile app. It was a leather bound Bible .Someone asked me what is there in the Bible and the next thirty minutes I could share Christ. I quote Br.Bhakt Singh again. Once he got into the train at night, knelt down at his berth and started praying. The man on the upper birth saw it .When he got up at midnight, he saw him still praying. When the train stopped in the morning, Br.Bhakt Singh got up from his knees and got down from the train. The man on the upper birth decided then and there that if God called him to serve Him, he will become like that praying man. Eventually God called him to ministry. He was Br.DGS Dhinakaran! The rest is history. **You may not know whom you are influencing but be faithful.**

> *Holiness is the hallmark of a Christian. In our day to day life we witness more with our lives than lips.*

We may not realize but we get umpteen opportunities in our daily life to pray and witness. We can never say that we don't need God in a given situation. Br.Lawrence was a cook in a mission guest house. He prayed in the kitchen as reverently as in a church.

Let us make prayer part of our lives .Pray earnestly, pray with perseverance, pray in faith. You can't please God without faith. **Let us pray and be persistent pray-ers.**

Be joyful always; pray continually; give thanks in all circumstances, for this is God's will for you in Christ Jesus. 1 Thes 5:16-18

May God bless us and bring great revival in our prayer lives.

**T B FRANKLIN**
Graduate ,Nacharam Zone-Hyderabad



# Family Altar

*("Family Altar" - simply means family Bible study, worship and family prayer )*

God wants us to have strong and loving families. One of the greatest helps He has given us to achieve this is family prayer. Communication is a basic building block for families, so communicating with God should be viewed as a basic building block of the family's faith. Many parents may say a simple grace at meal or a simple prayer with a child at bedtime, but do you want to do more? Do you want to actually connect your family to God through prayer? Do you want family prayer to make a difference? Prayer is the foundation of the Christian home and is one of the best ways to help your family thrive. We are living in a time where we are experiencing an unprecedented cultural attack on biblical values and the structure of the home. Busy schedules, technology distractions and a general lack of enthusiasm also make this vital goal difficult. It's important that we change the focus of our families from the world to the Lord.

The Bible says that we should give ourselves continually to prayer and to the ministry of the word in Acts 6:4 and what a wonderful example that can be in the home. True prayer is a way of life, not just for use in cases of emergency. Make prayer a good habit, and when the need arises you will be in practice! Let's never be too busy to pray.

If you consistently and fervently pray as a family, and as each member takes his or her turn and sincerely prays for others, impressions will come as to what you individually should do to help others. Thus, you can, in family prayer, receive personal and family revelation as to how to love and serve one another.

Now, Satan will do everything he can to keep us away from family prayer, or at least to see that our prayers are only intermittent and mechanical and without sincerity. In Daniel's day, Satan influenced evil men to pass laws against praying. In our days, Satan's efforts seem a little more subtle. But remember, the greatest schools on earth are individual homes. Yet many homes are voluntarily giving up family prayer by allowing other less important things to take priority.

If Satan can get us thinking that our children are too young or too old, or if he can get us angry with one another or preoccupied with TV programs or over-crowded schedules or caught up in some other aspect of the pressures of modern life so that we do not have family prayer, he has effectively won on that pointeven though many of the other things we do may be good in and of themselves.

**Purpose:**

- **To worship God together and learn more of His ways.** Children should learn to worship God in their early

years that they might have respect for Him in the later years. They need to learn how to regard Him and to realize that He is the Creator, Holy, and to be honoured in all that we say and do.

♦ **To honour God's Word, develop respect for it, and to live by it.** Remember the Words of the Lord Jesus, "Man shall not live by bread alone, but by every word that proceedeth out of the mouth of God" (Mat. 4:4).

♦ **Home is a good place to practice the exhortation,** "Let the word of Christ dwell in you richly in all wisdom; teaching and admonishing one another in psalms and hymns and spiritual songs, singing with grace in your hearts to the Lord" (Col. 3:16).

♦ **To establish the family in the faith, personal convictions, and doctrine.** Children and young people need convictions to stand up against their peers. The home makes a good Bible school where the children can be grounded as they face the humanistic, evolutionary philosophy of our modern society.

♦ **To pray over family problems and needs, burdens the children may have, and that they may have confidence in God who answers prayer in everyday things of life.** All the members of the family have personal needs. It would be good if they could learn to share them openly and take them before the Lord together. There are school needs, boy and girl friend problems, problems with playmates, personally problems such as timidity and fears of all kinds, questions about amusements, finances. Teenagers have deep needs and hate to express them for fear of being misunderstood or embarrassed. Their problems are big problems to them and must be considered. Mom and dad have needs of all kinds. Financial needs, office needs, the transportation worries and all kinds of things can be prayed for.

> ***To honour God's Word, develop respect for it, and to live by it***

♦ To pray and intercede for others such as the pastor, missionaries, sick and suffering,, unsaved loved ones, the neighbours, fellow believers in need, the church, those who are in trial or going through persecutions. Children who can learn to pray openly at home will have no problem praying publicly in the church weekly prayer meetings as they grow.

Who has to run the Family Prayer?

Basically, father, the head of the family has to run it. In his absence mother will do it. But some times we can give the chance to our children to lead so as to encourage them.

When is the right time to gather for the Family Prayer?

The time which is better for all the family members, that may be in the morning or night.

How much time to have Family Prayer?

Based up on the children's age we have to go from 20 min. to 45 min. or more

**How to have the Family Prayer?**

✓ Everybody should have their own Bibles but with the same version.

✓ Make it delightful, happy, interesting time filled with enthusiasm so that the whole family looks forward to it with real expectancy.

✓ Let it be a convenient time for all the members to involve in it.

Take time for discussion, answering questions, solving problems, and for self-expression.

✓ Do not spend time in criticizing or gossiping.

✓ Let the children that are old enough conduct the family worship time some time either in the whole or in part.

✓ Select a book of the Bible appropriate for your children's ages and have each family member read 2-3 verses. Let the children help choose what book of the Bible to read.

**Possible methods that may be used:**

Based up on our children age group and interest of them, we can choose any of the following methods:

Paragraph Bible study

Bible characters,

Doctrinal study

Miracles of Jesus

Parables of Jesus

Book study

Great chapters of the Bible etc

**Advantages of Family Altar:**

- We can uderstand God's ways.
- This is the time to learn how to confess our sins and how to have fellowship with fellow believers.
- It is beneficial to the Church and to the country. Christian societies are strengthened and increased by this Holy practices.
- Where the worship of God is constantly and conscientiously maintained, there the family enjoys happiness.
- It protects our family every day.
- The family's relationship will be developed and it builds unity and intimacy.
- It strengthens communication in the family.
- It releases your deepest hurts in the family
- The children will develop the attitude to depend upon the Lord Jesus.
- Children will learn how to pray and worship the Lord in the Church and outside the Church.
- It will help children and parents to build life on Christian values.

Family Prayers . . . all it takes is **T.I.M.E.**

- Talk about whatever is bothering you, no matter how small (1 Peter 5:7).
- Invite God to reveal His purposes, plans, and desires for your life (1 John 5:14–15).
- Make God the head of your home (Deuteronomy 6:5–9).
- Expect God to respond as you humble yourselves before Him (Mark 11:22–25).

**Sudarshanand Jyothi Rikka**

## వార్తలు (News)

- గోదావరి, ప్రాణహిత నదుల్లో ప్రవాహాలు పెరుగుతుండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుల్లోని మేడగడ్డ ద్వారా గరిష్ట నీటిని ఎత్తిపోసే ప్రక్రియ ద్వారా మళ్ళిస్తున్నారు.
- గురుకులాల్లో 667 పోస్టులకు కొత్త జోనల్ విధానం ప్రకారం నియామకాలు త్వరలో గురుకుల సొసైటీల నుంచి బోర్డుకు ప్రతిపాదనలు ఆ తర్వాత నోటిఫికేషన్లు విడుదల ప్రక్రియ ప్రారంభం కానుంది.
- ఈ నెల 11 నుండి ఈసెట్ చివరిదశ కౌన్సిలింగ్ ప్రారంభం
- ఎదురు చూస్తున్న టీఆర్టీ అభ్యర్థులకు సుమారు రెండున్నర సంవత్సరాల తరువాత నియామకాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# Testimony



- Special

నా పేరు రేష్మ, నేను A.M.S. (OU) కాలేజీలో B.Ed. పూర్తిచేసాను. మాది కరీంనగర్ జిల్లా, జమ్మికుంట ప్రాంతంలో ఉన్న ఒక చిన్న గ్రామం. మా ఇంట్లో అమ్మ, నాన్న, ఇద్దరు తమ్ముళ్ళు, నేను ఉంటాము. అమ్మ, నాన్న వ్యవసాయం చేస్తారు. నేను, తమ్ముళ్ళు చదువుకుంటున్నాము. మాది హైందవ కుటుంబం. ఇంట్లో అన్ని పండగలను జరుపుతారు. (దీపావళి, దసరా, మొహరం, క్రిస్మస్) నేను చిన్నప్పటి నుండి అమ్మ, నాన్న వాళ్ళు ఏది చెప్తే అదే అనుసరించేదాన్ని. నాకు ఎప్పుడూ ఒక ప్రశ్నకు సమాధానం మాత్రం దొరికేది కాదు. అది... నిజమైన దేవుడు ఎవరు ? అని. ఇంట్లో పూర్తిగా విగ్రహారాధన ఉంటుంది. మూఢనమ్మకాలు, తీర్థయాత్రలకు వెళ్ళడం, పుణ్యస్నానాలకు వెళ్ళడం వంటి మా ఇంట్లో ఆచరిస్తారు. వాటి అన్నింటిని అనుసరించిన నాకు సమాధానం మాత్రం లేదు. నేను డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నప్పుడు ఒక బైబిల్ స్టడీకి వెళ్ళినప్పుడు నిజమైన దేవున్ని నేను తెలుసుకున్నాను. సమాధానం దొరికిందని ఆనందం నాలో ఉంది. కానీ నేను చనిపోతే పాపజీవితాన్ని బట్టి నేను నరకాన్ని చేరుతాను అని తెలిసి భయపడేదాన్ని. ఈ విషయాన్ని మా ఇంటి దగ్గర్లో ఉన్న ఇ.యు. అక్క వాళ్ళతో చెప్పినప్పుడు నాకు ఇవాంజిలిస్టిక్ క్యాంప్ గురించి చెప్పి నన్ను క్యాంప్‌కు వెళ్ళడానికి ప్రోత్సాహించి సహాయం చేసారు. క్యాంప్‌లో దేవుడి ప్రేమ గూర్చి, ముఖ్యంగా "తప్పిపోయిన కుమారుడి" ఉపమానం ద్వారా నా పాపాలను ఒప్పుకున్నాను. రోమా 10:9 ద్వారా దేవుడు నన్ను రక్షించాడు. నా పాప స్వభావం వల్ల నరకానికి వెళ్ళవలసిన నన్ను కేవలం దేవుని కృప చేత తన బిడ్డగా చేసుకొని నిత్య జీవితంలోకి నడిపించి నిత్యజీవితాన్ని నాకు అనుగ్రహించాడు. నా జీవితంలో మొదటిసారిగా చాలా సంతోషంగా ఉన్న రోజు 16 ఆగష్టు 2016 నేను రక్షింపబడిన రోజు. క్యాంప్ నుండి ఇంటికి వచ్చాక అమ్మ, నాన్న చాలా తిట్టారు. ఎలాంటి క్యాంప్‌కి, చర్చికి గాని, సహవాసానికి గాని వెళ్ళనిచ్చేవారు కారు. ఒక సంవత్సరం మొత్తం ఒకే ప్రార్థన అంశంతో కన్నీటితో ప్రార్థించాను. నాకు సహవాసం, చర్చికి వెళ్ళడానికి సహాయం చెయ్యి దేవా అని ప్రార్థించేదాన్ని.

నేను క్యాంపస్‌కి వచ్చాక ఇ.యుని ఒక అక్క పరిచయం చేసింది. నేను బైబిల్ స్టడీస్‌కి క్రమంగా వెళ్ళడానికి దేవుడు నాకు సహాయం చేసాడు. ఇలా వెళ్తుండగానే లోకానుసారమైన అలవాట్లలో ఒకటి సినిమాలు చూడటం మాత్రం నాలో ఒక బలమైన శోధనగా ఉండేది. నా పరిస్థితి నా మెంటర్‌కి చెప్పినప్పుడు నా కోసం ప్రార్థించి, శోధనను ఎదుర్కొవడం కోసం ప్రార్థన, దేవుని వాక్యాన్ని చదవడం, వాక్యానుసారంగా జీవించడం అని చెప్పి 'మేలుకో మిత్రమా' అనే బుక్‌ని చదవమని సలహా ఇచ్చారు. అలా చేస్తుండగానే ఆ వారంలో బైబిల్ స్టడీలో కూడా దేవుడు శోధనను ఎదుర్కొనే మార్గాన్ని నాకు యోసేపు జీవితం ద్వారా చూపించాడు. నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన తీర్మానం, దేవుని యందు భయం నాకు శోధనను ఎదుర్కోవడానికి సహాయం చేసాయి. నేను కూడా ఇక ఎన్నడూ సినిమాలు చూడకూడదని దేవుడితో తీర్మానం చేసుకున్నాను. ప్రార్థన జీవితంలో ఎదుగుదలకు మొదటిగా యేసుక్రీస్తు ప్రార్థన జీవితం. దానియేలు, పౌలు, పేతురు, ప్రొ. ఇనాక్‌గారు, జోష్ఫ్ అభిషేకరావు గారి జీవితాల నుండి ఎక్కువగా ప్రార్థనలో ఉండటం దేవుడు నాకు నేర్పించాడు. All Night Prayersలో మా ఇయు అవసరాలను, వ్యక్తిగత అవసరాలను ప్రతి ఒక్కరు ప్రార్థించడం, ఎక్కువ సమయం ప్రార్థించడం నేర్చుకున్నాను. మా గ్రాడ్యుయేట్స్, సీనియర్ అక్క వాళ్ళు మాకు మాదిరిగా ఉండేవారు. వారి ప్రార్థన జీవితం, వారి సాక్ష్య జీవితం, క్రమశిక్షణ, నశించు విద్యార్థుల పట్ల భారం, ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడటం, స్తుతించడం, మహిమ పరచడం, క్రీస్తును పోలిన జీవితాన్ని జీవించాలనే వారిలో ఉన్న బలమైన కోరిక నన్ను ఎంతగానో దేవుని ప్రేమ వైపు నడిపించాయి. నేను క్రీస్తును పోలి జీవించాలనే ఆశ కల్గింది. ఆశను ఆచరణలో పెట్టడానికి దేవునిపై ఎక్కువ ఆధారపడటం నేర్చుకుంటున్నాను.

మా కాలేజీలో Annual Day సందర్భంగా ఒక Gospel Song పాడటానికి దేవుడు నాకు అవకాశం ఇచ్చారు. సువార్తను చెప్పే ప్రతి మార్గాన్ని ఉపయోగించుకోవడానికి దేవుడు నాకు సహాయం చేసారు. Birthday Parties, Christamas program.... వంటి వాటిని కాలేజీలో దేవుడి గురించి చెప్పడానికి అవకాశం కల్పించిన దేవుడికే మహిమ కలుగును గాక. నేను ఈ మధ్య స్ట్రైట్ గారి జీవిత చరిత్రను చదివాను. వారి యొక్క క్రమశిక్షణ జీవితం, దేవుడి సేవలో సమర్పణ జీవితం, తగ్గింపు స్వభావం నన్ను ప్రభావితం చేసాయి. స్ట్రైట్ గారు ఒక రోజు మొత్తం దేవున్ని స్తుతించడం నేను చదివాను. నేను కూడా ఒక రోజును నిర్ణయించుకొని దేవున్ని స్తుతించాను. నిజంగా ఆ రోజు ఎంతో ఆనందగా అన్పించింది. కాని అన్ని సందర్భాలలో స్తుతించడం ఎంత కష్టమో కూడా నేర్చుకున్నాను.

ఇయు విద్యార్థిగా నశించిపోతున్న విద్యార్థులకు క్రీస్తు సువార్తను ప్రకటించడం నా బాధ్యతగా దేవుడు నాకిచ్చిన గొప్ప అవకాశాన్ని బట్టి నేను ఎల్లప్పుడు స్తుతిస్తాను.

మా కుటుంబ రక్షణ కోసం, దేవుడి కోసం నా జీవిత అంతం వరకు నమ్మకంగా ఉండటం కోసం ప్రార్థించండి.

**– సహోదరి రేష్మ,** హైదరాబాద్




# పుస్తక పరిచయము

| | | |
|---|---|---|
| పుస్తకము పేరు | : | **గోధుమ గింజ** – జోసఫ్ అభిషేకరావు జీవిత చరిత్ర |
| ప్రచురణ కర్తలు | : | యుఐయస్ఐ పబ్లికేషన్ ట్రస్ట్ |
| రచయిత | : | పి.టి. చాందపిళ్ళ |
| పేజీలు | : | 56 |
| వెల | : | 25/- |

**"గోధుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును" – యోహాను 12:24**

ఈ వాక్యం జోసఫ్ అభిషేకరావు జీవితానికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈయన విద్యార్థుల కొరకు గోధుమ గింజగా మారాడు. 1947, అక్టోబరు 15వ తేదీన జోసఫ్ రాజమండ్రిలో జన్మించాడు. 1966 మే నెల 18 నుండి నీలగిరి కొండల్లోని కోటగిరిలోని యుఐయస్ఐ హైఫీల్డ్‌లో నాయకత్వ శిబిరం జరిగింది. విజయవాడ నుండి జోసఫ్ ఈ క్యాంపుకు వచ్చాడు. ఆ క్యాంపుకు డైరెక్టర్ పి. సత్కీర్తిరావు. జోసఫ్‌ను వ్యక్తిగత సువార్త ద్వారా పి.సి. వర్గీస్ ప్రభువు వద్దకు నడిపించాడు. దేవుడిచ్చిన దర్శనాన్ని అనుసరించి 14, జులై 1969 యుఐయస్ఐలో స్టాఫ్ వర్కర్‌గా చేరారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది గింజల నుండి ఈ 'గోధుమ గింజ'ను ఉత్తమ వ్యవసాయకుడు ప్రత్యేక పరచుకున్నాడు. జులై 21, 1969, స్టాఫ్ శిక్షణ కోసం మద్రాస్ వెళ్ళి విద్యార్థుల పట్ల ఎంతో భారంతో తిరిగివచ్చాడు. తిరుపతి, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, అనకాపల్లి, వైజాగ్ ఇంకా ఎన్నో ప్రాంతాలలో అవిశ్రాంతంగా విద్యార్థుల మధ్య పనిచేశాడు.

అనారోగ్య కారణంగా 1969 అక్టోబరులో వైద్య పరీక్షల నిమిత్తం క్రిస్టియన్ మెడికల్ కళాశాల ఆసుపత్రికి వెళ్ళాడు. 1970 డిశంబరు 16న శస్త్రచికిత్స జరిగింది. 1971 మార్చి 1 సోమవారం సాయంత్రం 7-45 నిమిషాలకు ఎవ్వరూ ఊహించని రీతిలో ఇరవై మూడున్నర ఏళ్ళ క్రిందట తాను జన్మించిన రాజమండ్రిలోనే జోసఫ్ కన్నుమూసాడు.

**ఏ చింతనీ నీ భుజాలకెత్తకోకు, ఒక్కటైనా నీకు భారమే**
**పని నాది, కేవలం నాది , నీ పనిని నా భుజాలకెత్తు**

జోసఫ్ బైబిల్‌లోని మొదటి పేజీలో కనబడే ఈ మాటల్లో తన ప్రగాఢ వాంఛ వ్యక్తమవుతుంది.

**సన్నిహితుల స్పందన :**

1. ప్రొ. దేవపాల్ – గంటల తరబడి ఆయన చేసే ప్రార్థన, వాక్యధ్యానం నన్నెంతో అకట్టుకున్నాయి
2. దీనబంధు – ఆయన ప్రార్థనల ఫలితం ఆయన చేసిన పరిచర్యలో కన్పించేది
3. సత్కీర్తిరావు – జోసఫ్ నిర్మోహమాటంగా వ్యవహరిస్తూ కేవలం ప్రభువు మహిమ కొరకు పనిచేసేవాడు.
4. జి.జె. రాయ్ – తాను ఎక్కడికి వెళ్ళినా ఆక్కడ బైబిల్ స్టడీని ప్రారంభించాలనే ధ్యేయంతో పనిచేస్తూ ముందుకు సాగేవాడు
5. యం. క్రిష్ణయ్య – ఆయన ప్రార్థన ఆయన జీవితంలో చూసేవాళ్ళం
6. విశాల్ మంగల్‌వాడి– భక్తి భావంతో కూడిన ఈయన జీవనశైలి ఎంతో ప్రశంసించదగినది.

విద్యార్థుల మధ్య పరిచర్య దర్శనం కలిగిన ప్రతి ఒక్కరు తప్పక చదువవలసిన జీవితగాధ.

ఈ పుస్తకం కొరకు సంప్రదించవలసిన చిరునామా : డిపార్ట్‌మెంట్ ఆఫ్ లిటరేచర్, యుఐయస్ఐ-ఎ.పి. నంబూరు – 522508, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – **సహో. సి.హెచ్. నాగరాజు**

## గ్రాడ్యుయేట్ హెల్పర్స్ శిక్షణా కార్యక్రమము 5-11 జులై '19



యుఐయస్ఐ – తెలంగాణా రాష్ట్రము నందు గ్రాడ్యుయేట్ హెల్పర్స్‌గా పనిచేయుటకు తీర్మానించుకొని వచ్చిన నలుగురు గ్రాడ్యుయేట్ హెల్పర్స్‌కు, ఒక స్టాఫ్ కో-ఆర్డినేటర్‌కు స్థానిక రాష్ట్ర కార్యాలయము నందు జులై 5 నుండి 11 వరకు శిక్షణా కార్యక్రమము జరిగినది. సహోదరులు రామకృష్ణ, సుధాకర్, దేవేందర్, కిరణ్, స్టాఫ్ కో ఆర్డినేటర్ సహో. నెహెమ్యా ఈ శిక్షణా కార్యక్రమము నందు శిక్షణ పొందారు. సహో. దివాకర్‌రెడ్డి, సహో. సుధీర్ కుమార్ గడ్డం, సహోదరి మాధవి సుధీర్ కుమార్, సహో. గాబ్రీయేల్, సహో. బాబి, సహో. విజయ్ ప్రసాద్ రిసోర్స్ పర్సన్స్‌గా వివిధ అంశాలను బోధించారు. సహో. రాజ్‌కుమార్, స్టాఫ్ కో అర్డినేటర్ హైదరాబాద్ ఈ కార్యక్రమమును కో ఆర్డినేట్ చేసారు. తమకు కేటాయించిన ప్రదేశాలలో దేవుని కొరకు నమ్మకముగా ఆయన మహిమార్థం విద్యార్థి దర్శనం కలిగి పనిచేయుటకు ప్రార్థించండి.

# COUNCIL-2019 DIGEST

COLLECTION OF DATA : It is decided to collect the data through from respective EU's through PRISM software and District coordinators will consolidate the data.

OUT GONE STUDENTS FOLLOW-UP: Out-gone students follow-up diary should be maintained by the respective EU's and they should beencouraged to attach themselves to other EUs.It is also decided to conduct GTP programs especially in Hyderabad and Ranga Reddy Dist., with focus on their career development.

DETAILS OF F.O.F :Council has decided to collect the data of friends of other faiths in EU's.

MICRO PRAYER CELL : It is decided to allot Students to Graduates as MPC's in the inaugural meeting of EU's – "APPAGINTHALU"

CONDUCTING OF L.C.C: all EUs and EGFs may plan to conduct Local Central Councils(L.C.C.) for better planning and Evaluation .

THRUST ON EVANGELISM: Evangelism AIM has to be expounded in every EU to encourage and equip the constituency for Evangelism.

FORMATION OF URBAN AND INTERNATIONAL CELL: a new cell is formedto study, design and coordinate Urban and International students ministry in the state from the year 2019-20.

ORGANISING OF CAMPS: student programs and camps should be planned and conducted based on their academic schedules.

NEXT UESI-T.S COUNCIL Next Dates : 9 – 10 May, 2020.

Respectfully submitted by
**A. Justin Anandraj**
Secretary-E.C.

## Report on Leadership Orientation Program - 2019

Praise God for enabling us to conduct "Leadership Orientation Program and Senior Advisors meet" on 28th – 30th July 2019 at UESI TS Study Center Jinnaram with a Theme: Walk Worthy of your calling" Eph 4:1. Total 57 delegates for Leadership Orientation Program and 25 delegates for Senior Advisors meet attended and blessed by various topics. The focus of this program is to give Leadership directions for the next two years. This program started with a time of prayer on 28th July 2018, praying for various needs of Telangana Student Ministry, Mr. M.N. Ravi kumarof Nellore been the devotional speaker emphasized on Character Building, Spiritual Leadership and qualities.

The other topics are Vison and Planning, Focus Areas of Telangana, ADream for Telangana, Committee members roles and responsibilities, Communication and language, Organizational structure, Importance of Synergy in the organization and Departmental Planning's.

In Senior Advisors meet, the main topics are Roles of Senior Advisors, Mentoring and MPCs, Student Initiative, Open Homes and limitations.

Apart from this PRISM orientation with hands-on experience was given by Mr. Mahindfor both Senior Advisors and Office bearers of UESI-TS.

I take this opportunity,On Behalf of P&E Department, to thank all the Executive committee members for giving us the opportunity to conduct "Leadership Orientation Program – 2019", and also thank all the Speakers, Co-ordinatorMr. Prabhakar staff & team and Mr. Prasanna for all the logistics. And acknowledge and thank the presence of Mr. Selvadurai National staff and the session taken and also Mr. Mahind for PRISM orientation.



– కవిత

# నలుగురు మిత్రులు

ఇశ్రాయేలీయుల రాజవంశంలో ముఖ్యులు
లోపంలేని సౌందర్యం కలిగి
సకల విద్యాప్రవీణత, జ్ఞానంతో నిండినవారు
తత్వజ్ఞానం తెలిసి, రాజనగరునందు నిలువదగినవారు
అయితేనేం? బందీలయ్యారు. బానిసలయ్యారు.
దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా
పేర్లు మార్చేశారు. భాష మారిపోయింది
రాజుగారి భోజనం, ద్రాక్షారసం పుచ్చుకోమన్నారు
భయపడలేదు ఆ నలుగురు మిత్రులు
అపవిత్రపరచుకోకూడదని నిర్ణయం చేసేశారు.
పవిత్రత కోసం ప్రాణాన్ని సైతం లెక్కచేయని వీరి ధీరత్వాన్ని
ఏ మాత్రం రాజీ పడకూడదన్న వారి తీర్మానాన్ని
మెచ్చాడు ప్రభువు, ఇచ్చాడు అధిపతికి కటాక్షాన్ని
శాకధాన్యాదులతోనే పొందారు అధిక సౌందర్యాన్ని
దేవుడిచ్చిన జ్ఞానంతో సకలశాస్త్ర ప్రవీణత, వివేచనతో
నిలిచారు వీరు రాజైన నెబుకద్నెజరు సముఖమున
విచారణలో తేలిన విషయం, రాజ్యంలో అందరికంటే
పదియంతలు శ్రేష్టులుగా గుర్తింపు పొందారు.
కలను, కల భావాన్ని తెలియజేయమన్నాడు రాజు
కలసి ప్రార్థించారు. పరలోక దేవుని కటాక్షమును పొందారు.
కలను వివరించిన దానియేలు అయ్యాడు అధిపతిగా
మిగిలిన ముగ్గురూ అయ్యారు విచారణకర్తలుగా
బంగారు ప్రతిమకు నమస్కరించమన్నారు. అగ్నిగుండంతో బెదిరించారు
మా దేవుడు రక్షింప సమర్థుడు. ఒకవేళ రక్షింపకపోయినను
నీ దేవతలకు పూజింపమని స్పష్టం చేసారు వీరు
తలవెండ్రుకలు కాలలేదు, వస్త్రములు చెడిపోలేదు
అగ్నివాసన అసలే లేదు.
"ఇవ్విధముగ రక్షించుటకు సమర్థుడగు దేవుడు
గాక మరి ఏ దేవుడు లేడు" శాసనం చేశాడు రాజు.
ఈ ధైర్యం, రాజీపడని నైజం నీకు, నాకు ఉందా?
ఈ అంత్యదినాల్లో, అపాయకరమైన కాలాల్లో
నీ, నా జీవన విధానం ఎలా ఉంది?
ఉప్పువలె సారం కలిగి, మనుష్యుల
ఎదుట వెలుగును ప్రకాశింపచేస్తున్నామా?
మన స్నేహం, సహవాసంలో ఉప్పు, వెలుగు ఉన్నాయా?

– డా. డి. మెర్సీ సుజాత, ఓయు జోన్




జులై 2019

# ప్రార్థనాంశాలు

### ఈస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్ –
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహో. కె. కిరణ్ కుమార్,

**ఖమ్మం :**

జరిగిన ఎల్.టి క్యాంప్, స్టాఫ్ కోఆర్డినేటర్‌కు బేస్ ప్లేస్‌గా ఇచ్చినందులకు, డాక్టర్ రవి అన్న కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన నూతన గృహాన్ని బట్టి స్తుతించండి.

సహోదరి ఉమ గురుకులం డిగ్రీ కళాశాల ఇంటర్వ్యూ, సహో. సురేష్ జేఎల్ఎం ఉద్యోగం, ఖమ్మం గ్రాడ్యుయేట్లు అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, గర్ల్స్ హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్ పర్మిషన్ కొరకు, ఎస్సి మరియు బిసి హాస్టల్స్ లో బైబల్ స్టడీస్ అర్థవంతంగా జరుగులాగున ప్రార్థించండి.

**వరంగల్ ఐసిఇయు :**

ఇయర్ ప్లాన్ దేవుని చిత్తంలో అమలు అగునట్లు, జూలై 28 ఇనాగ్యురల్ ప్రోగ్రాం కొరకు, కమిటీ మెంబర్లు అందరు తమ బాధ్యతలు నెరవేర్చునట్లు, నూతన ఇబియస్ సెల్స్ కొరకు, సీనియర్ అడ్వయిజర్ కొరకు, నూతన కళాశాలలు మరియు నూతన కాంటాక్ట్స్ కొరకు, బ్రదర్ శాంతకుమార్ కుటుంబానికి సంతానం అనుగ్రహించబడునట్లు ప్రార్థించండి.

### నార్త్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్

**కరీంనగర్ :**

జరిగిన ఎల్.టి క్యాంప్ లో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి

నూతన కమిటీ, అర్థవంతమైన పరిచర్య, స్టూడెంట్స్ స్టడీస్ మరియు పరిచర్య బ్యాలెన్స్ చేయునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల పరిచర్య మరియు వారి సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

### వెస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**పఠాన్ చెరువు :**

గడచిన విద్యాసంవత్సరంలో జరిగిన పరిచర్యను బట్టి, ఇందిరమ్మ మరియు సూర్యోదయ కాలనీలలో ప్రారంభమైన బైబిల్ స్టడీస్, ఇయు ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, అవుట్ రీచ్ కళాశాలలు, అన్ని బైబిల్ స్టడీస్ కొరకై ప్రార్థించండి.

**సంగారెడ్డి :**

గడచిన విద్యాసంవత్సరంలో జరిగిన పరిచర్యను, బ్రదర్ రాజకుమార్ మరియు సిస్టర్ ఎస్తేర్ వివాహం, నూతన కమిటీని బట్టి స్తుతించండి.

పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థుల కొరకు, నూతన కమిటీ సభ్యుల కొరకు, విద్యార్థులు పరిశుద్ధ జీవితము జీవించునట్లు, నూతన ఇజియఫ్, విద్యార్థుల పరిచర్యకై పనిచేయునట్లు ప్రార్థించండి.

**సిద్ధిపేట :**

నూతన విద్యాసంవత్సర పరిచర్యలోనికి ప్రవేశించుటను బట్టి, ఇయర్ ప్లాన్‌ను బట్టి, ఇజియఫ్ కమిటీ నూతనంగా సిద్ధిపేటలో ఏర్పాటును బట్టి ప్రభువును స్తుతించండి.

నూతన విద్యాసంవత్సర పరిచర్య కొరకు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, గవర్నమెంట్ రెసిడెన్షియల్ కళాశాల కోహెడలో గాస్పెల్ ఈవెనింగ్ జరుగుట కొరకు, క్రమంగా ఇజియఫ్ జరుగుట కొరకు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ కొరకు, సహో. నాగరాజు, సహో. ప్రకాష్ వివాహం కొరకు, సహో. అరుణ్ భవిష్యత్తు కొరకు, స్టాఫ్ సహో. ప్రభాకర్ కుటుంబం కొరకు మరియు పరిచర్య కొరకు ప్రార్థించండి.

**తెలంగాణ యూనివర్సిటీ :**

ఎల్.టి క్యాంప్‌కు విద్యార్థులు హాజరు అగుటను బట్టి స్తుతించండి.

నూతన వార్షిక ప్రణాళిక, గర్ల్స్ మినిస్ట్రీ బలపడునట్లు, నూతన విద్యాసంవత్సరంలో పరిచర్య మరియు అకడమిక్ షెడ్యూల్ క్రమంగా జరుగునట్లు, నూతన గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు ప్రార్థించండి.

**కామారెడ్డి :**

గత ఏడాది పరిచర్యలో దేవుడు చేసిన మేలులను బట్టి, స్టూడెంట్స్ డిగ్రీ పరీక్షలు మంచిగా వ్రాసినందులకు మరియు సియుసెట్ పిజిలో శేఖర్ కు వచ్చిన 348 ర్యాంక్, స్టూడెంట్స్ ఎల్.టి. క్యాంపు కు హాజరైన విధానం బట్టి స్తుతించండి.

నూతన ఇయు కమిటీ మరియు ఇజియఫ్ కమిటీ గూర్చి, కామారెడ్డి లోకల్‌గా అన్నికళాశాలలో స్టూడెంట్స్‌ను రీచ్ అగునట్లు, భిక్నూర్, ఉప్పల్వాయి గురుకుల కళాశాల పరిచర్య గూర్చి, సౌందర్య ఆంటీ ఆరోగ్యం కొరకు, డిగ్రీ పూర్తి చేసుకొనిన విద్యార్థుల భవిష్యత్ స్టడీస్ గూర్చి ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి.హెచ్. నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
యు.ఇ.యస్.ఐ–టి.యస్ స్టేట్ ఆఫీస్ – సహో. నెహెమ్యా
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**దిల్‌షుక్‌నగర్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, మంత్లీ ప్రేయర్ డే, కాంట్రిబ్యుషన్స్‌ను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్లు మరియు స్టూడెంట్స్ యొక్క ఆత్మీయ ఎదుగుదల, స్టాఫ్ కోఆర్డినేటర్ సహో. రాజకుమార్ ఆరోగ్యం, పరిచర్య కొరకు, నూతన కమిటీ, ఇజియఫ్ గ్రాడ్యుయేట్ కుటుంబాలు మరియు పిల్లల కొరకు, సిస్టర్ సింధు మరియు సిస్టర్ గోవర్ధిని కుటుంబ రక్షణ కొరకు, సెమిస్టర్ ఎగ్జామ్స్ వ్రాయుచున్న విద్యార్థుల ఫలితాల కొరకై ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

సిస్టర్ సంధ్య సుఖప్రసవం కొరకు, సిస్టర్ స్నేహ హైదరాబాద్‌కు బదిలీ అగునట్లు, సిస్టర్ రత్న జాబ్, పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, స్వీటీ, చెర్రీల స్టడీస్ మరియు పెండింగ్ శాలరీస్ కొరకు ప్రార్థించండి.

**కోఠీ జోన్ :**

అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ రమణ మరియు సిస్టర్ అమలకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, సిస్టర్ ఫ్లోరీకి లభించిన ప్రమోషన్ కొరకు, నూతనంగా యాడ్ అయిన సహో. విద్యాసాగర్ కుటుంబం కొరకు, కోటగిరి సియంటిసికి అటెండ్ అయిన బ్రదర్ ఇనోక్, నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

కోఠీ కాలేజీ నందు క్రమంగా అర్థవంతంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, నూతన కమిటీ ఎఫెక్టివ్‌గా పనిచేయునట్లు, అన్ రీచ్డ్ కళాశాలల కొరకు, ఇనాగ్యురల్ మీటింగ్, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న గ్రాడ్యుయేట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**బోయినపల్లి :**

బ్రదర్ రాహుల్ ఇంటర్న్‌షిప్ పూర్తి అయినందులకు స్తుతిస్తూ కెరీర్ నిమిత్తం ప్రార్థించండి. సహో. యాకోబు మరియు స్వప్నల కుటుంబాన్ని దీవించి ఇచ్చిన కుమారుడిని బట్టి సహో. సుబ్బారావు మరియు జాస్మిన్ కుటుంబాన్ని దీవించి ఇచ్చిన కుమార్తెను బట్టి స్తుతించండి. సహో. తిలక్ హౌస్ లోన్ మంజూరు అయినందుకు, మేడ్చల్ ప్రాంతంలో గ్రాడ్యుయేట్ కుటుంబం వచ్చిన దాన్ని బట్టి , సహో. నరసింహ రాజు కుటుంబం, కొంపల్లి, బోయిన్‌పల్లిలో జరుగుతున్న రెండు ఇజియఫ్ లను బట్టి స్తుతించండి.

జూలై 13వ తేదీన జరగబోయే ఇనాగ్యురల్ కొరకు, స్టూడెంట్స్ సిద్ధార్థ్, జోసెఫ్, శాంతి వీరి యొక్క ఇంటర్న్‌షిప్ కొరకు, సిస్టర్స్ రోజా రాణి, విజయ, ప్రతిభ వీరి యొక్క ఆరోగ్యం కొరకు సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్ :**

బ్రదర్ సిద్ధార్ధ ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

గడిచిన సంవత్సరం పరిచర్యలో దేవుని కృపకై, ఇడబ్ల్యు యస్ కాలనీలో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

రానున్న విద్యాసంవత్సరంలో పరిచర్య, ఇయు ఇజియఫ్ కమిటీలు, వార్షిక ప్రణాళిక, గర్ల్స్ మినిస్ట్రీ, ఇడబ్ల్యు యస్ కాలనీ విద్యార్థుల స్టడీస్, రక్షణ, అవుట్ గోయింగ్ విద్యార్థుల కెరీర్, గ్రాడ్యుయేట్లు పరిచర్యకు అందుబాటులో ఉండునట్లు, అర్థవంతమైన ఎంపిసిలు మరియు మెంటరింగ్ జరుగునట్లు, సహో. కిరణ్ తండ్రిగారి ఆరోగ్యం నిమిత్తం మరియు కాలి నొప్పి త్వరగా తగ్గునట్లు, సహో. అనీల్ తండ్రి గారి ఆరోగ్యం మరియు కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్ :**

జిన్నారంలో జరిగిన నాయకత్వపు తర్ఫీదుకు వికారాబాద్ నుండి నలుగురు విద్యార్థులు (1.అరుణ్, 2.రవి, 3.చందు మరియు 4.రాజ్ కుమార్) హాజరగుటను బట్టి, వేసవి సెలవుల తర్వాత ఇజియఫ్ ప్రారంభించుకోవడానికి దేవుడు సహాయం చేసినందుకు ఆయనను స్తుతించండి.

డిగ్రీ విద్యార్థులు వ్రాసిన పరీక్షా ఫలితాల కొరకు, ప్రేయర్ వీక్ జరుగులాగున మరియు 2019-20 వార్షిక ప్రణాళిక, సిద్ధపాటు కొరకు, సహో. వెంకట్ ఉద్యోగ ప్రయత్నంలో దేవుని సహాయం కొరకు ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

జూన్8 న జరిగిన ఇనాగ్యురల్ మీటింగ్‌ను బట్టి స్తుతించండి.

నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, నూతన విద్యా సంవత్సర పరిచర్య కొరకు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ (సిఎంపి, గాస్పల్ ఈవెనింగ్), అవుట్ రీచ్ కళాశాలలు (సిఐటిడి, ఐటిఐ), నేచర్ క్యూర్ విద్యార్థులు బైబిల్ స్టడీస్‌కు అటెండ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు
నల్గొండ - యన్. శ్రీనివాస్
గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**కోదాడ :**

గడచిన సంవత్సరం పరిచర్య, నూతన కమిటీ ఏర్పాటు, ఇజియఫ్‌కు చేర్చబడిన నూతన కుటుంబాలు, సహో. నాయుడు బాబు సిస్టర్ సుష్మలకు దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

క్రమమైన ఎంపిసి మరియు బైబిల్ స్టడీస్ కొరకు, వార్షిక ప్రణాళికకు అనుగుణంగా పరిచర్య జరుగునట్లు, విద్యార్థుల పరీక్షా ఫలితాలు, సహో. పాల్ భవిష్యత్ స్టడీస్ కొరకు, సహో. నాంచారయ్య యశోదల ఆదరణ కొరకు, సహో. రత్నాకర్ కుటుంబం కొరకు, సహో. రాజు కెరీర్ మరియు జాబ్, సహో. ప్రవీణ్ సివిల్ సర్వీసెస్ కోచింగ్, సిస్టర్ పావని వివాహం, అవుట్ రీచ్ సెంటర్లు రీచ్ అగునట్లు, దేవుని నడిపింపు ప్రకారం నూతన కమిటీలు పనిచేయునట్లు ప్రార్థించండి.

**కొత్తకోట :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ మరియు ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, బైబిల్ స్టడీ ప్లాన్ ఇంప్లిమెంట్ అగునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల మరియు పరిచర్యలో చొరవ నిమిత్తం, నూతన విద్యార్థులు చేర్చబడునట్లు, మెంటరింగ్ జరుగునట్లు, గ్రాడ్యుయేట్లు బాలెన్స్ కలిగి పనిచేయునట్లు, పరిచర్య అంతటిలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.

**మహబూబ్ నగర్ :**

గడచిన విద్యా సంవత్సరం పరిచర్య మరియు పూర్వ విద్యార్థి ప్రవీణ్ కు వచ్చిన డిగ్రీ సీట్‌ను బట్టి స్తుతించండి.

'స్టమక్ ఇన్ఫెక్షన్'తో బాధపడుచున్న సహో. మోజెస్ స్వస్థత కొరకు, ఇయు కమిటీ మీటింగ్, పాలమూరు యూనివర్సిటీలో పరిచర్య స్టెబిలైజ్ అగునట్లు ప్రార్థించండి.









# గద్వాల్ విజయగాధ

గద్వాల్.... పేరు వినగానే పట్టుచీరలకు ప్రసిద్ధి గాంచిన పట్టణమని మనందరికీ తెలుసు. మహబూబ్‌నగర్ జిల్లాలో రెవిన్యూ డివిజన్ కేంద్రంగా గద్వాల్ తాలూకా ఉండేది. ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో గద్వాల్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడింది.

పదిహేడు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు, రెండు పాలిటెక్నిక్ కళాశాలలు, ఒక బి.ఇడి కళాశాల ఉన్నాయి. పదివేల మంది విద్యార్థులు ఈ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు.

1993వ సంవత్సరానికి ముందు ఇక్కడ విద్యార్థుల మధ్య పరిచర్య ప్రారంభించబడినట్లు ఆధారాలున్నాయి. సహోదరి షాలమితి విద్యార్థుల పట్ల భారం కలిగి ప్రార్థిస్తూ పనిచేసారు. ఫలితంగా సహోదరులు విజయరాజు, జేకబ్, సత్యకుమార్, ప్రసాద్, క్రిష్టఫర్, సహోదరి సలోమి ఈ పరిచర్యపట్ల భారం కలిగి కలిసి పనిచేసారు. ఆ సమయంలో సీనియర్ గ్రాడ్యుయేట్ సహో. ఎ.యస్.ఐజక్ ఎంతగానో ప్రోత్సహించారు. సహో. రాజేష్, సహో. భాస్కర్, కళాశాల విద్యార్థి సహో గోపాల్ యుఐయస్ఐ పరిచర్యలో భాగస్వాములయ్యారు. అప్పటకే సింగిల్ గ్రాడ్యుయేట్‌గా ఉన్న సహో. కృష్ణమాచారి, సహో. అగస్టీన్, సహో. కిరణ్ కలిసి విద్యార్థి పరిచర్యను ముందుకు కొనసాగించారు. మిషనరీ స్టూడెంట్‌గా సహో. జగదీష్ ఉత్తరాఖండ్ వెళ్ళాడు. 2012లో సహో. ఓబులాపతి, 2013లో సహో. కృష్ణమాచారి బదిలీపై గద్వాల్ విడిచి వెళ్ళవలసి వచ్చింది. పరిచర్య కుంటుపడింది.

2018లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటి ప్రణాళికలో భాగంగా "10 ఫోకస్ ప్లేసెస్"లో గద్వాల్‌ను ఎంపిక చేయడం జరిగింది. దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతమైన గద్వాల్ కొరకు రాష్ట్రంలోని అన్ని ఇయు, ఇజిఎఫ్‌లు ప్రార్థించారు.

జూన్ 2018లో 'ప్రేయర్‌వాక్'తో విద్యార్థి పరిచర్యకు తెరతీయడం జరిగింది. జులై మాసంలో సంఘ సభ్యులకు 'ఫ్యామిలీ కాన్ఫరెన్స్' ఏర్పాటు చేసారు. స్థానికంగా ఉన్న సహో. రాజేష్, అగస్టీన్, భాస్కర్, గోపాల్, సహోదరి రాధిక మొదలగు గ్రాడ్యుయేట్లతో పరిచర్య పట్ల ఆసక్తి కలిగినవారు ఆ సమయంలో కలిసారు. ఆగష్టు 2018లో ఇజిఎఫ్ ప్రారంభించబడింది. సెప్టెంబరులో గర్ల్స్ ఇవాంజిలిస్టిక్ క్యాంప్ ఏర్పాటు చేయగా 45 మంది విద్యార్థినులు హాజరయ్యారు. అక్టోబరు'18లో గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా సహో. నెహెమ్యా వచ్చారు. నవంబరులో ఇయు బైబిల్ స్టడీ ప్రారంభించబడి, విద్యార్థి పరిచర్య గూర్చి వివరించబడింది. డిశంబరు'18లో క్రిస్‌మస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసారు. మార్చి'19లో స్థానిక సంఘ స్త్రీలకు 'మహిళాదినోత్సవం' జరుపబడింది. ఏప్రిల్‌లో ఒక రోజు 'వ్యక్తిగత బైబిల్ పఠన'పై స్థానిక గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. జూన్ 2019లో ఇజిఎఫ్ కమిటీ ప్రార్థనా పూర్వకముగా ఏర్పాటు చేయగా ప్రస్తుతం క్రమంగా ఇజిఎఫ్ బైబిల్ స్టడీ జరుగుతుంది. విద్యార్థుల మధ్య పరిచర్య కూడా బలపడింది. ప్రస్తుతం 2 ఇబియస్‌లు, 1 బిబియస్ జరుగుతుంది. విశ్వాస విద్యార్థులు ఏడుగురు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. నాలుగు కుటుంబాలు పరిచర్యలో తోడ్పడుతున్నాయి. ప్రస్తుతం గద్వాల్‌లో సహో. దేవేందర్ గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా ఉన్నారు. గద్వాల్‌లోని విద్యార్థుల మధ్య భవిష్యత్తులో గొప్ప పరిచర్య జరుగునట్లు ప్రార్థించండి.

**– సహో. ఓబులేసు, స్టాఫ్,**
మహబూబ్‌నగర్








– కథానిక

# ప్రార్థన లో రహస్యం

ఆలివ్ నూనె బొత్తిగా దొరకడం లేదు, సరే ఆలివ్ మొక్క నాటితే సరిపోతుంది అనుకున్నాడు విల్సన్. మొక్కని నాటాడు. దేవా! దీనికి వర్షం కావాలి దీని వేళ్ళు చాలా సున్నితమైనవి. కాబట్టి మెల్లని తొలకరి జల్లును కురిపించు అంటూ ప్రార్థించాడు. ఆ ప్రకారమే దేవుడు చిరుజల్లును కురిపించాడు. “దేవా! ఈ మొక్కకి సూర్యరశ్మి కావాలి సూర్యుని ప్రకాశింపజేయి” అంటూ ప్రార్థించాడు. అలానే వెచ్చని సూర్యరశ్మి తొలకరి మేఘాలను చీల్చుకుంటూ వచ్చింది. తేమ కావాలి దేవా ఈ మొక్క కణజాలాలకు పుష్టి కలిగేందుకుగాను తేమని పంపించు మళ్ళీ ప్రార్థన, చల్లని మంచు తేమ ఆ మొక్కని ఆవరించింది. విల్సన్ సంతోషపడ్డాడు. కానీ ఆ సాయంత్రమే ఆ మొక్క వాడిపోయింది.

విల్సన్ విచారంగా ఇదంతా తన స్నేహితుడు జాన్సన్‌కు వివరించాడు. ఆయనన్నాడు “నేను కూడా ఒక మొక్కను నాటాను చూడు! అది పచ్చగా కళకళలాడుతుంది, దానిని సృష్టించినది దేవుడే కాబట్టి దాని బాగోగులు ఆయనకే బాగా తెలుసు. దేవునితో నేనేమి బేరమాడలేను. అలా చెయ్యి, ఇలా చెయ్యి అంటూ సలహాలు ఇవ్వను దేవా! ఈ మొక్కకు ఏది కావాలో అది చెయ్యి అని మాత్రం ప్రార్థించాను. తుఫాను కావాలో, తుషారము కావాలో, నీరెండ కావాలో, నీటి ఊటలు కావాలో ఆ మొక్కకు ఏది కావాలో ఆయనకు తెలుసుకదా!

విల్సన్‌కు ఈ విషయము ఎంతవరకు అర్థమైందో నాకైతే తెలియదు కానీ ఈ కథను చదివిన నాకు మాత్రం నేను చేసిన పొరపాట్లు, తప్పుల తడకలు, ఒకవైపు ప్రార్థిస్తూనే సొంతంగా తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల కలిగిన ఫలితాలు గుర్తుకు వచ్చాయి. ఇన్నాళ్ళు ఎంత బుద్ధిహీనంగా ప్రవర్తించాను. నా జీవితంలో దేవుడి పనికి, ఆయన చిత్తానికి ఏ మాత్రము ప్రాముఖ్యతను ఇవ్వకుండా స్టడీస్ తర్వాత ఏ జాబ్‌లో చేరాలో తెలియక, దేనికి సిద్ధపడాలో ఆలోచించక కనపడిన వాళ్ళందరి సలహాలు స్వీకరించాను, దేవుని చిత్తానికి లోబడుతున్నాననే అనుకుంటూ నా ప్రణాళికనే అమలు పర్చాను.

నా మనసులో కలిగిన భావాలు, దేవుడు నన్ను స్పందింపజేసిన తీరు ఎక్కడ మరిచిపోతానో అని నా క్వయిట్ టైం బుక్‌లో ఇలా రాసాను.

“మనము ప్రార్థన చేసినపుడు కొన్నిసార్లు దేవుడు ఆలస్యం చేస్తాడు. మనము సహనం కోల్పోయి తొందర పడతాము. ఒక ఫలం పండే దాక ఉండలేం పచ్చిగా ఉన్నప్పుడే తుంచెయ్యాలని చూస్తాం. మన ప్రార్థనలకు జవాబు కోసం ఓపికతో కనిపెట్టలేం. మనం అడిగేవి పొందడానికి, దేవుడు సరి అయిన సమయాన్ని సిద్ధపరిస్తే ఆ సమయానికి ముందే ఆరాటపడటం అవివేకం. దేవునికి ఒక పనిని అప్పగించినప్పుడు ఇంక ఆయనే చూసుకొంటాడని మన చేతులను దులిపేసుకోవడమే మంచిది. ఆయన ఒక్కడే అంతా చేస్తున్నాడని అంతో ఇంతో సహాయమందిద్దాము అనుకోవడం మన తాపత్రయమే. మన ప్రార్థనలకు జవాబు రాకపోవడానికి, ఆలస్యం కావడానికి కారణం పనిని దేవునికి అప్పగించి మన ప్రయత్నాలు మనము చేస్తుండడమే” అని రాసుకున్నాను.

– సహోదరి శ్యామలకృపారావు
ఎ.జి.జోన్

## దేవునికి స్తుతులు

మన రాష్ట్ర యుఇయస్ఐ అధ్యక్షులు **సహో. యన్. సునీల్ కుమార్** గారు హృదయ సంబంధిత అనారోగ్యం కారణంగా జూన్ 24న స్థానిక యశోద వైద్యశాలలో చేరారు. దేవుడు తన అపారమైన కృపలో సహోదరునికి స్వస్థత అనుగ్రహించారు. దేవునికి స్తుతులు చెల్లిద్దాము. సంపూర్ణ స్వస్థత కొరకు, రాష్ట్ర పరిచర్యలో బలముగా వాడబడునట్లు ప్రార్థించండి.

- జీవితగాథ

# ప్రార్థనా వీరుడు - జాన్ నెల్సన్ హైడ్

(1865 - 1912)



ఆ ఓడ అమెరికా నుండి ఇండియాకు బయలుదేరింది. ఓడ పై అంతస్తులో ఉన్న జాన్ హైడ్ అనబడే ఆ యువకుడు తన చేతిలోని ఉత్తరాన్ని కోపంతో నలిపి క్రిందపడేశాడు. నేను మిషనరీగా వెళ్లాలని ఈ ఓడ ఎక్కలేదా? నా తండ్రి ప్రముఖుడైన క్రైస్తవ మతాధికారి కాదా? ఆయన క్రైస్తవ కళాశాల మరియు సెమినరీలో చదివియుండ లేదా? ఆయన తన స్నేహితుడు ఎవరో చెప్పిన దానిని బట్టి తాను ఆత్మలో బాప్తీస్మము పొందలేదని, ఇండియాలో మిషనరీ పరిచర్య చేయుటకు అర్హుడు కాదని చెప్పుట సబబేనా? అని యువకుడైన జాన్ హైడ్ ఎంతో ఆవేదన చెందాడు. కాని చివరిసారిగా ఆ ఉత్తరాన్ని మరలా చదివాడు. తనకు ఇప్పటివరకు అవసరము లేని, తాను ఇంతవరకు పొందినది ఏదో నిజంగానే తనకు కావాలేమో?

**బాల్యం :**

జాన్ నెల్సన్ హైడ్ 1865 లో రెవ. స్మిత్ హారిస్ హైడ్ అనే ప్రెస్బిటేరియన్ పాస్టరు గారికి కార్తేజ్, ఇల్లినాయిస్ నందు జన్మించాడు. అతడు మరియు అతని సహోదరుడైన ఎడ్మండ్ ఎంతో సన్నిహితంగా ఉండేవారు. వారు తమ చిన్నప్రాయము లోనే యేసును తెలుసుకున్నారు. కాలేజీ విద్యనూ, సెమినరీ విద్యనూ కలిసే చదివారు. ఎడ్మండ్ మోంటానా అనే ప్రదేశానికి మిషనరీగా వెళ్ళాలని ఎంతో ఆశించాడు. కాని అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించాడు. ఈ సంఘటన సీనియర్ క్లాస్ చదువుతున్న హైడ్ హృదయాన్ని ఎంతో కలిచివేసింది.

**దేవుని పిలుపుకు లోబడుట :**

ఆ తరువాత అతడు తన జీవితములో దేవుని పిలుపును కనుగొని దానికి విధేయుడయ్యాడు. అతడు లేఖనాలను పూర్తిగా చదివి, ప్రార్థనలో ఎదుగుతూ పూర్తికాల పరిచర్యకు సిద్ధపడసాగాడు. అతడు తన స్నేహితులందరిలో ఒక ప్రత్యేకమైన వానిగా ఉన్నాడు. మిషనరీగా ప్రతిభావంతమైన సేవను చేయాలని భావించాడు. అతని జీవితం విప్లవాత్మకంగా మారిపోయింది. అతడు అందరి గురించి వ్యక్తిగతంగా ఎంతో సమయం ప్రార్థించేవాడు. అతని ఆత్మ ఎప్పుడూ జ్వాల వలె మండుతూ ఉండేది. ప్రార్థన ద్వారా గొప్ప పనులు చేయగలనని విశ్వసించేవాడు. అదే అతని జీవితంలో ప్రాముఖ్యమైన లక్షణంగా గుర్తించబడింది. ప్రార్థన అతనికి వింతైన శక్తిని ఇచ్చేది. "అతడు ఒక ప్రార్థనా కాగడా. అది వెలుగుచు, వేడిని పుట్టిస్తుంది". అతడు అభిరుచితో, స్వీయ సంకల్పంతో దేవుని పరిచర్యకు అవసరమైన శక్తిని పొందుకున్నడా? తాను చదివిన ఉత్తరం ద్వారా హైడ్ మరలా మరలా తనను తాను ప్రశ్నించుకున్నాడు. ఆ ఓడ ప్రయాణంలో మిగతా సమయంలో ఎక్కువ భాగాన్ని ప్రార్థనలో గడిపాడు. అతడు తాను ఆత్మ ద్వారా నింపబడాలని, అ.కా 1:8 లో చెప్పబడిన విధముగా " అయినను పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేము లోను, యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను" అను మాటలను అనుభవపూర్వకంగా తెలుసుకోవాలని ఆశించాడు.

**ఇండియా దేశంలో పరిచర్య తొలిదినాలు :**

1896 వరకు ఒక్కరు కూడా దేవుని వైపు తిరగలేదు. ఈ విషయమై ప్రభువు సన్నిధిలో ఆవేదనతో విజ్ఞాపన చేశాడు. సంఘం బైబిల్ ప్రమాణాలకు చాలా దూరంగా ఉందని తెలుసుకున్నాడు. ప్రజలు యేసును విప్లవాత్మకమైన విధేయతతో వెంబడించుట లేదు. కొందరు స్వీయ ఆనందాలకు అలవాటుపడ్డారు. మరికొందరు శ్రమలకు భయపడసాగారు. హైడ్ ప్రజలలో ఉజ్జీవం రావాలని, పరిశుద్ధత ప్రమాణాలు పెరగాలని బిగ్గరగా విలపిస్తూ ప్రార్థించేవాడు.

1898 లో అతడు టైఫాయిడ్ వ్యాధితో 7 నెలలు పీడింపబడ్డాడు. ఆ సమయంలో దేవుడు అతని హృదయంలో

యబ్బేజు ప్రార్థనను పెట్టాడు. (1 దిన. వృ 4: 10) లోని మాటలు అతని హృదయాంతరాలలోనికి వెళ్ళింది. అతడు తన రోగ పడకలోనే పరలోక సన్నిధిని పొందాడు.

బీడు భూమిగా ఉన్న ఆత్మీయ పొలాలను చూసినపుడు, అతడు ఎంతో వేదన చెందేవాడు. విశ్వాసులకు మార్గాలను తెరవాలని ప్రార్థించాడు. 1899 సంవత్సరంలో అతడు రాత్రంతా మోకరిల్లి ప్రార్థనలో గోజాడాడు. "పగలంతా పనిచేసి రాత్రంతా ప్రార్థనలో దేవుని సన్నిధిలో ఇతరుల గురించి విజ్ఞాపన చేయుట నేను ఇది వరకు ఎన్నడూ చేసియుండలేదు" అని ఒక ఉత్తరములో తన ఇంటివారికి తెలియజేసాడు. ఇతరులు అతడు చాలా అతిగా ప్రవర్తిస్తున్నాడని అనుకునేవారు. కాని (1 కొరింథీ 2:14,15) ఆత్మ పూర్ణముగా ప్రవర్తించే వారిని అర్థము చేసుకోలేము. హైడ్ ఇతరుల వ్యాఖ్యలను లక్ష్య పెట్టలేదు. అతడు దేవుని శక్తి మరియు దీవెన వైపే తన గురిని పెట్టాడు.

**అతని జీవితం విప్లవాత్మకంగా మారిపోయింది. అతడు అందరి గురించి వ్యక్తిగతంగా ఎంతో సమయం ప్రార్థించేవాడు. అతని ఆత్మ ఎప్పుడూ జ్వాల వలె మండుతూ ఉండేది.**

### సియాల్కోట్ లో ఉజ్జీవం :

1904 వ సంవత్సరంలో ఇండియాలోని విదేశీ మిషనరీలు సియాల్కోట్ (ప్రస్తుతం పాకిస్థాన్ లో వుంది) ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఆత్మలో ఉజ్జీవింపబడటం మరియు మిషనరీ పరిచర్యలో ప్రోత్సహించుకోవడం ఆ సమావేశ ప్రధాన ఉద్దేశాలు. పరిచర్యలో ఉజ్జీవం రావాలంటే ఏకైక మార్గం – ప్రార్థన అని వారు గుర్తించారు. ఫలితం వచ్చేవరకు దేవుని యెదుట మొఖ్ఖ పెట్టాలని వారు నిశ్చయించుకున్నారు. దేశంలోని అంధకార శక్తులతో పోరాడటానికి బలమిమ్మని వారు ప్రార్థనలో పోరాడారు. సియాల్కోట్ ఉజ్జీవం అకస్మాత్తుగా వచ్చింది కాదు. ఛార్లెస్. జి. ఫిన్ని ఈ విధంగా వ్రాసాడు "ఉజ్జీవం అనేది ఒక గోధుమ పైరు లాంటిది కాని అద్భుతం కాదు, ఏ ప్రదేశంలోనైనా ఉజ్జీవం దేవుని ద్వారా గెలుపు కొరకు లేదా చావుకైనా సాహసంతో సిద్ధపడిన వ్యక్తుల ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది"(మత్తయి 11:12).


హైడ్ ప్రార్థనా జీవితముతో పంజాబ్ సహవాసం నుండి వచ్చిన అతని స్నేహితులు పురికొల్పబడ్డారు. 1904 కన్వెన్షన్‌లో జాన్ హైడ్ దేవుని వద్ద నుండి ప్రత్యక్షతను పొందాడు. అతడు దేవుని పట్ల ఆశ కలిగి ఉన్నప్పటికీ బోధన మరియు పాపము విషయంలో ఎన్నోసార్లు పోరాటాన్ని కలిగిఉండేవాడు. కన్వెన్షన్‌లో అతడు ప్రసంగిచేటప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా తన స్వంత ఆత్మ విషయమై గద్దించబడ్డాడు. పరిశుద్ధత మరియు పాపం మీద విజయం మన స్వీయ క్రమశిక్షణ లేదా శరీరాన్ని బాధించుకొనుట ద్వారా కాదు గాని క్రీస్తు వలె వాటిని విజయవంతంగా ఎదుర్కోవాలని , మనము మనలో పనిచేస్తున్న దేవునిపై నమ్మకముంచుట ద్వారా దానిని సాధించవచ్చని తెలుసుకున్నాడు.

అతనిలోని పరిశుద్ధాత్మ నింపుదల అతనిని ఒక ప్రార్థనా యోధునిగా మార్చివేసింది. యెషయా 62:67లో వలె అతడు రక్షకుని ప్రకటించే విషయంలో ఎన్నడూ అలసిపోలేదు. అతడు ప్రతి మీటింగ్‌కు వెళ్లేముందు "ప్రభువా నాకు ఆత్మలను దయచేయుము లేకుంటే నేను మరణిస్తాను" అని దేవుని దగ్గర ఎంతో మొఖ్ఖ పెట్టేవాడు. ఆ తరువాతి దినాలలో ఇండియా అంతటా పర్యటించి పరిచర్య చేశాడు. అప్పటికే అతనిని అందరూ "ప్రార్థనాపరుడైన హైడ్" అని పిలువసాగారు. కలకత్తా, ముంబాయి వంటి నగరాల కోసం అతడు ప్రత్యేకంగా విజ్ఞాపన ప్రార్థనలు చేశాడు. అతడు మోకాళ్ళ మీద ఉండి ప్రార్థిస్తుండగా ప్రజలు వణకుచు పశ్చాత్తాపపడేవారు. పరిశుద్ధాత్మ అభిషేకం పొంది ప్రార్థనా వీరుడిగా ఎన్నో ఆత్మలను గెలిచాడు హైడ్.

### ఆఖరి ప్రయాణం :

1911 లో అతడు తన ఆఖరి ప్రయాణంలో ఇండియా నుండి అమెరికాకు ప్రయాణిస్తూ బ్రిటిష్ దీవులలో ఇండియా నుండి వచ్చిన మిషనరీలను కలుసుకున్నాడు. ఘ్రూబరీ అనే ప్రాంతంలో అతడు ఎంతో భారంతో ప్రార్థిస్తుండగా అతని గుండె ఎడమ నుండి కుడివైపుకు కదిలించబడింది. అతడు 1942లో తన 46వ ఏట అమెరికా దేశానికి వెళ్ళగా అతని బ్రెయిన్‌లో ట్యూమర్ ఉన్నట్లు అక్కడి వైద్యులు కనుగొన్నారు. శస్త్ర చికిత్స అనంతరం ఫిబ్రవరి 1912 లో అతడు "క్రీస్తు విజయాన్ని ఈ లోకంలో ఎలుగెత్తి చాటండి" అనే తన నినాదంతో నిత్యరాజ్యానికి కొనిపోబడ్డాడు. అతడు సువార్త బీజాలను నాటడం ద్వారా పాకిస్తాన్‌లోని సియాల్కోట్ మరియు ఉత్తర ఇండియాలోని అనేక ప్రజలు యేసుక్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించారు.

**– సహోదరి. రూత్ వినయ్,** రంగారెడ్డి జిల్లా.




# వ్యక్తిగత బైబిల్ పఠనము

## పరిశీలన (Observation)

### మార్కు 12:41-44

**1.** ఎ) ఈ వాక్య భాగములో నేనేమి చూస్తున్నాను ?
దేవాలయం, యేసు, కానుక పెట్టె,
జనసమూహము, డబ్బులు, ధనవంతులు, బీద
విధవరాలు, శిష్యులు, రెండు కాసులు.
**బి)** నేనేమి తాకుతున్నాను ?
యేసు, శిష్యులు, కానుక పెట్టె, పేద
విధవరాలు
**సి)** నేనేమి వాసన చూస్తున్నాను ?
----------------------
**డి)** నేనేమి వినుచున్నాను ?
కానుక పెట్టెలో వేసే డబ్బుల శబ్దం
రెండు కాసులు వేసినప్పుడు వచ్చిన శబ్దం
ధనవంతులనేకుల మాటలు, జనసమూహపు
శబ్దం
యేసు ప్రభు శిష్యులతో మాట్లాడిన మాటలు
**ఇ)** నేనేమి రుచి చూస్తున్నాను ?
----------------------
**ఎఫ్)** ఈ సంఘటన నాకు ఎలా అనిపిస్తుంది ?
How do I feel ?
ధనవంతులు విశేషముగా సొమ్మును
కానుకగా దేవునికి ఇచ్చేప్పటి సంతోషం
పేద విధవరాలి రెండు కాసుల అర్పణలోని
ఆనందం ప్రభువు విధవరాలి అర్పణనే
గొప్పగా ఎంచినప్పుడు ఆశ్చర్యం

**2.** ఈ వాక్యభాగములోని ప్రజలు :
ఎ) యేసు :
కానుక పెట్టె ఎదుట కుర్చున్నారు.
డబ్బులు వేయడాన్ని చూస్తున్నారు.
ధనవంతులు విశేషంగా సొమ్ము వేయడం,
బీద విధవరాలు 2 కాసులు వేయటం కూడా
చూసారు.
శిష్యులను పిలిచి విధవరాలే ఎక్కువ వేసిందని
చెప్పారు. ధనవంతులు వారి సమృద్ధిలో నుండి
వేస్తే ఈమె తన లేమిలో కలిగినదంత,
జీవనమంత వేసిందని చెప్పారు.

బి) **శిష్యులు :**
యేసు పిలిచినప్పుడు వచ్చారు.
యేసు మాటలు విన్నారు.

సి) **జనసమూహము :**
కానుక పెట్టెలో డబ్బులు వేస్తున్నారు.

డి) **ధనవంతులు :**
కానుక పెట్టెలో విశేషముగా సొమ్ము
వేస్తున్నారు.

ఇ) **బీద విధవరాలు :**
కానుక పెట్టెలో రెండు కాసులను అర్పణగా
వేసింది.

**3.** వాక్య భాగములో ఉన్న ప్రదేశాలు
యెరూషలేము దేవాలయములోని కానుక పెట్టె
ఉన్న స్థలం.

**4.** సమయ సూచికలు :-

**5.** వాక్యభాగములోని సంగతులు
(Things happend)
– యేసు కానుకల పెట్టె దగ్గరలో కూర్చుండి,
జన సమూహాలను గమనించడం
– ధనవంతులనేకులు విశేషముగా సొమ్ము
వేయడం
– బీద విధవరాలు రెండు కాసులు
అర్పించడం.
– ప్రభువు శిష్యులతో అందరికంటే ఆమే
ఎక్కువ వేసింది అనడం

**6.** క్రియా పదాలు (Activity / action words)
కూర్చుండి సొమ్ము వేయుచుండిరి
డబ్బులు వేయుట 2 కాసులు వేయగా

చూచుచుండెను
శిష్యులను పిలిచి
ఎక్కువ వేసెనని
చెప్పుచున్నాను
సమృద్ధిలో నుండి వేసారు
జీవనమంతా వేసెను

7. పదే పదే వచ్చిన పదాలు (Repeated words)
ఆయన, కానుక పెట్టె, బీద విధవరాలు,
డబ్బులు వేయుట, డబ్బులు వేసిన, వేసెను.

8. చిన్న పదాలు
సమృద్ధిలో నుండి వేసిరి **"గాని"** ఈమె తన లేమిలో

**వివరణ** (Interpretation)

**వాక్యభాగ సందర్భము :**

ప్రభువైన యేసు తాను సిలువ వేయబడక ముందు పస్కా పండుగను ఆచరించడానికి యెరూషలేము దేవాలయానికి వచ్చిన సందర్భంలో ఈ సంఘటన జరిగింది. ప్రధాన యాజకులు, శాస్త్రులు, పెద్దలు ఆయన అధికారాన్ని ప్రశ్నించి, ఆయనను పట్టుకోవాలని ఎంతో ప్రయత్నం చేసారు. వారిని ఉపమానముతోనూ, ప్రశ్నలతోనూ, ధర్మశాస్త్ర గంథ ప్రవచనాలతోనూ ఎదుర్కొన్నారు. సామాన్య ప్రజలకు శాస్త్రులను గూర్చి హెచ్చరించారు.

శాస్త్రులు అందరూ వారిని గుర్తించాలని పెద్ద అంగీలు ధరించుకొని వీధులలో తిరుగుతూ ఉంటారు. సంత వీధులలో ప్రజలు వారిని పొగడుతూ వందనాలు చెప్పడం వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. సమాజ మందిరాలలో విందులలో అందరూ వీరిని ఉన్నత తరగతికి చెందిన ప్రత్యేకమైన వారుగా గుర్తించి ప్రముఖ స్థానాలను ఇచ్చి ఘనపరచాలని కోరుకుంటారు. ప్రజలందరూ వీరు చాలా భక్తి గలవారు అని అనుకోవాలని దీర్ఘ ప్రార్థనలతో నటిస్తారు. బయటకు భక్తిపరులుగానే కనపడతారు గాని లోలోపల దురాశాపరులు, నిర్దయులు, నిస్సహాయులని బలహీనులని పీడించేవారు, వీరికి మరి ఎక్కువ కఠినమైన శిక్ష ఉంటుంది అని యేసుక్రీస్తు సంతోషంగా ఆయన మాటలు వింటున్న సామాన్య ప్రజలను హెచ్చరించిన తరువాత కానుకల పెట్టె దగ్గర ఈ సంఘటన జరిగినది.

యెరూషలేము మందిరములో 13, బాకా ఆకారం గల కానుక పెట్టెలలో కానుకలను సేకరిస్తారు. వాటిని మందిరములో సేవకోసం, యాజకుల అవసరాల కోసం ఉపయోగిస్తారు. ప్రభువు మందిర ఆవరణలో కూర్చుండి, జనులు కానుక పెట్టెలో డబ్బులు వేయడాన్ని గమనిస్తూ ఉన్నారు. ఆయన కానుకలను, వాటిని వేసే వ్యక్తుల హృదయ వైఖరులను చూస్తూ ఉన్నారు. ధనవంతులు అనేకమంది చాలా ఎక్కువ మొత్తంలో నాణేలను తీసుకువచ్చి పెట్టెలో వేస్తున్నప్పుడు పెద్ద శబ్దం చేస్తూ ఉండవచ్చు. మరికొందరు వారి గుప్పిళ్ళ నిండా డబ్బులను కానుక పెట్టెలో వేస్తూ ఉన్నా వారెవ్వరు ప్రభువు మెప్పును పొందలేదు. ప్రభువును ఆకర్షించింది ఆ బీద విధవరాలి యొక్క త్యాగపూరితమైన దాతృత్వం. ఆమె వస్త్రధారణ, దీనస్థితి ఆమె నిరాశ్రయతను, పేదరికాన్ని సూచిస్తూ యుండి ఉండవచ్చు.

"కాసు" అనే మాట గ్రీకు భాషలో అతి తక్కువ విలువగల నాణేలకు వాడేది. అయితే ఈ బీద, కడు దీనస్థితిలో ఉన్న విధవరాలు నిజమైన దాతృత్వాన్ని చూపింది. త్యాగపూర్వకంగా తనకున్నదంతా ప్రభువుకు సమర్పించింది. ఆ రెండిటిలో ఒక్క కాసును కూడా తన నిత్యావసరాల కోసం ఉంచుకోలేదు. తన అవసరాల కొరకు కొంత ఉంచుకొని మిగిలినది దేవునికి ఇవ్వడం అన్నది "దేవునికి తగిన అర్పణగా" ఆమె భావించలేదు. ధనవంతులనేకులు పెద్ద మొత్తంలో డబ్బును కానుకల పెట్టెలో వేసినా అది వారికేమీ ఖర్చు కాదు. అది వారినేమీ నొప్పించదు. ఎందుకంటే వారి అవసరాల కొరకు ఖర్చు చేసుకోవడానికి వారికి ఇంక ఎంతో ధనం వారి దగ్గర మిగిలి ఉంది. దేవునికి ఇస్తున్న దానికంటే ఎన్నో రెట్లు తమ కొరకు మిగుల్చుకునే ధనవంతుల ధారాళమైన కానుకలకు ప్రభువు విలువనివ్వలేదు. దేవుడు మనుష్యుల హృదయంలోని వైఖరులను (Attitudes) ఉద్దేశ్యాలనే (Motives) చూస్తాడు. పెద్ద మొత్తాల కంటే నిజమైన దాతృత్వంతో ఇచ్చే చిన్న అర్పణలే దేవుని దృష్టిలో ఎంతో విలువైనవని ప్రభువు శిష్యులకు తెలియచేసారు. ఇస్తున్న వారి మనోభావాలు, ఇవ్వడంలో వారి త్యాగం దేవుడు చూస్తాడు అన్నది శిష్యులు గ్రహించాలని ప్రభువు ఈ బీద విధవరాలు త్యాగ పూరిత సమర్పణను మాదిరిగా వాళ్ళ ముందుంచారు.

**అన్వయింపు :** (Application)

నేను ఎంత ఇస్తున్నానో అన్నదే కాకుండా నేను ఎంత మిగుల్చుకొని ఇస్తున్నాను అన్నది ప్రభువు చూస్తారు. నా లేమిలో నేనిచ్చే చిన్న అర్పణ (కానుక) అయినా ప్రభువును ఎంతో సంతోషపెడుతుంది.

బీద విధవరాలిలా ఉన్నది అంతా ప్రభువుకిచ్చి దిన అవసరాల కొరకు ప్రభువు వైపు చూసే విశ్వాసం లోనికి నేను ఎదగాలన్నది నా ప్రార్థన.

దేవుని కోసం నా దగ్గర ఉన్నదాన్ని ఇవ్వడంలో నాకు ఇంకా ధైర్యం, విశ్వాసం కావాలి.

**మాధవి సుధీర్ కుమార్,** యుఇయఎస్ఐ స్టాఫ్, హైదరాబాద్



- ప్రత్యేకం

# జవాబు రాని ప్రార్థనలు - కారణాలు

నేను ఆత్రుతతో ప్రార్థన చేస్తున్నా, వాగ్దానాల కోసం ఆశతో వేడుకుంటున్నా, నేను నా బాధలను ఆయనకు తెలియపరుస్తున్న మరియు పూర్తిగా వినయంతో, విశ్వాసంతో ప్రార్థిస్తున్నా కూడా దేవుడు స్పందించుట లేదు ఎలాంటి జవాబు రావడం లేదు - ఎందుకు?

అడుగుడి మీకు ఇవ్వబడును అనే వాగ్దానం నిజం కాదా? దేవుని వాక్యం నిజమైనది కాదా? నా విశ్వాసంలో ఏమైనా లోపం ఉందా? నా గురించి ఎటువంటి చింత దేవునికి లేదా? నాకు తెలియకుండా నేనేమైనా పాపం చేశానా? ఎందుకు దేవా? ఎందుకు? ప్రార్థనకు జవాబు రాని ప్రతి మనస్సు ఇలాంటి ప్రశ్నలతో వేదించబడుతుంది.

ప్రార్థన అనునది ఒక మిష్టరి కాబట్టి పరిమితమైన మెదడు దాని తీవ్రతను తెలుసుకోవడం చాలా కష్టం. ప్రార్థన గురించి తెలుసుకోవలసినది చాలానే ఉంటుంది. దేవుని వాక్కు సహాయాల నిధి ఆ దేవుని వాక్యంలో మన ప్రార్థనలను దేవుడు ఎందుకు తిరస్కరించాడో మనం తెలుసుకోవచ్చును.

మనకు తరచు జ్ఞాపకం చేయబడుతున్న విషయం ఏమిటంటే జవాబు అందని ప్రార్థన అంటూ ఉండదు. ప్రతి ప్రార్థనకు జవాబు ఉంటుంది. దేవుడు ప్రతి ప్రార్థనకు జవాబు "అవును", "లేదు" లేదా "కొద్దికాలం ఆగు" అని తెలియజేస్తారు. దేవుడు ప్రతి ప్రార్థనకు ఖచ్చితంగా జవాబు ఇస్తాడు.

ఒక విశ్వాసి "దేవుడు నా ప్రార్థనకు ఎందుకని జవాబు ఇవ్వట్లేదు?" అని అనడంలో కంటే "నేను అడిగినది నాకు ఎందుకని దొరకట్లేదు?" అని మనం తెలుసుకోవాలి. దీనిని బట్టి ప్రతి ప్రార్థనకు జవాబు దొరుకుతుందని అర్థం కాదు. చాలా రకాల పరిస్థితులు ప్రార్థనకు జవాబు రాకుండా చేస్తాయి. ఉదాహరణకు స్పష్టంగా అడగటంలో వైఫల్యం కావటం, దేవుని చిత్తం తెలుసుకోవటంలో వైఫల్యం కావటం మరియు ధృడమైన పట్టుదలతో అడగటంలో వైఫల్యం చెందటం వంటివి జవాబు పొందని ప్రార్థనకు సాధారణ కారణాలుగా చెప్పవచ్చు. వీటితో పాటు నాలుగు ప్రధానా కారణాలను ఆలోచిద్దాం.జవాబు పొందని మరియు ఆలస్యంగా జవాబు పొందే ప్రార్థనలకు ప్రధాన కారణాలు.

1. పాపం (SIN)
2. స్వంత ఆసక్తి (SELF)
3. సాతాను (SATAN)
4. దేవుని సార్వభౌమాదికారం (SOVEREIGNITY OF GOD)

## 1. పాపం (SIN):

ఒక స్టూడెంట్ సైకిల్‌పై పేవ్‌మెంట్ పై త్వరగా తన ఇంటికి చేరుకోవాలని వెళ్తున్నాడు, అక్కడే ఉన్న కుక్కలు ఆ స్టూడెంట్‌ను చూసి భయంకరంగా మొరుగుచు వెంబడించటంతో ఒక వైపు కుక్కను చూస్తూ, మరోవైపు వేగంగా సైకిల్ తొక్కడం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఆ అబ్బాయి ఎదురుగా ఉన్నటువంటి గోడను చూడక దానిని ఢీ కొట్టి బలమైన దెబ్బతో స్పృహ తప్పి పడిపోయాడు. కొన్ని సార్లు మనం కూడా వినయంతో, విశ్వాసంతో, ధృడమైన పట్టుదలతో ప్రార్థిస్తూ ఉంటాం కాని మన ప్రార్థనలకు అడ్డంకులను గమనించుకోము.

"నా హృదయంలో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నా మనవి వినకపోవును". - కీర్తన 66:18. ప్రత్యేకంగా పేర్కొనబడిన పాపాలను కొన్నింటిని పరిశీలిద్దాము :

### A. అవిధేయత :

"అయితే యెహోవా మాట వినక ఆయన ఆజ్ఞను భంగము చేసినయెడల యెహోవా హస్తము మీ పితరులకు విరోధముగా నుండినట్లు మీకును విరోధముగా నుండును". I సమూ 12:15

దేవుడు మనల్ని ప్రేమించి ఇచ్చిన ఆజ్ఞలను నేరవేర్చకపోవడం, ఆయన వాక్యాన్ని నిర్లక్ష్యం చేయడం. ప్రతి దినం ఆయన మనతో ముచ్చటిస్తున్న మాటలను పెడచెవిన పెట్టి వాటిని జీవితానికి అన్వయించుకోకపోవడం వాటిని ఆచరణలోకి తేవకపోవడం మరియు కొంతమంది ప్రార్థనలకు జవాబు రాకపోవడానికి కారణం వారు వారి యవ్వనంలో వారి తల్లితండ్రులకు మరియు దేవుని యెదుట చేసిన తిరుగుబాటుకు పశ్చాత్తాపపడకపోవడం. కొందరి ప్రార్థన ప్రభావపూరితంగా ఉండకపోవటానికి కారణం వారిని దేవుడు తన సేవ చేయటానికి క్రీస్తును యెరుగని ప్రదేశానికి వారిని

వెళ్ళమన్నప్పుడు అవిధేయత చూపడం. "అవిధేయత మరియు తిరుగుబాటు పాపపు వ్యక్తిత్వాన్ని నిర్వచిస్తాయి"

**B. అవిశ్వాసము :**

విశ్వాసము నుండి బయలుపడని ప్రతిది పాపమే – రోమా 14:23, యాకోబు 1:6 – 8. చింత అనేది దేవునికి అవమానాన్ని కలిగిస్తుంది. చింత అనేది విశ్వాసానికి విరుద్ధం. ప్రార్థన ఆయనను గౌరవపరుస్తుంది. మన పాపపు శరీరం యొక్క పరిమితుల వలన మనము ధృడమైన విశ్వాసముతో ఉండలేకపోతున్నాము కాబట్టి మనము కూడా మూగ దయ్యము పట్టిన కుమారుని తండ్రి వలె– నమ్ముచున్నాను, నాకు అపనమ్మకము ఉండకుండా సహాయము చేయుమని బిగ్గరగా ఆయనకు మొర్రపెట్టాలి. దేవుని వాక్య సహాయంతో విశ్వాసంలో బలపడాలి.

**C. సరిచేయబడని తప్పులు :**

కావున నీవు బలిపీఠము నొద్ద అర్పణము నర్పించుచుండగా నీ మీద నీ సహోదరునికి విరోధ మేమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చినయెడల అక్కడ బలిపీటము నెదుటనే నీ యర్పణము విడిచి పెట్టి మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము. అటు తరువాత వచ్చి నీ యర్పణము అర్పింపుము – మత్త 5:23,24

నిందలు, అనవసరమైన పుకార్లు ప్రార్థనలకు ఆటంకాలుగా ఉంటాయి. అన్యాయమైన ప్రయోజనాన్ని లాభాన్ని పొందడం మరియు మోసం ప్రార్థన శక్తిని తగ్గించి వేస్తాయి (నిర్గ 22:22–27)

ఒక యౌవనస్తుడు బైబిల్ పాఠశాలకు వెళ్ళినప్పుడు అక్కడ బోధకుడు పదే పదే ఒక విషయాన్ని ప్రస్తావించాడు – "మనం బయలుపరచకూడదు అనుకున్న విషయాన్ని దేవుడు దాచడు". అప్పుడు ఆ యవ్వనుడు నేను నా విషయాన్ని అధికారులకు బయలుపరిస్తే వారు నన్ను జైలుకు పంపుతారు అని, బయలుపరచకపోతే మనశ్శాంతి ఉండదని అతనికి తెలుసు. కాబట్టి అతడు దేవుని సన్నిధిలో తన పాపాలకై పశ్చాత్తాపపడి అధికారులకు లొంగిపోయి జైలుకు వెళ్ళాడు అప్పుడు దేవుడు అతనికి జైలునే మిషన్ ఫీల్డ్ గా ఇచ్చాడు.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును – I యోహా 1:9

కీర్తన 32లోని దావీదు మహారాజు పశ్చాత్తాపాన్ని స్టడీ చేద్దాం. కీర్తన 51 ని మోకాళ్ళపై ఉండి చదువుతూ దానిని మన సొంత ప్రార్థనగా ప్రార్థిద్దాం. ఆ ప్రార్థనలో మన పాపాల్ని పేర్కొంటూ సరిచేయబడదాం.

**D. పిసినారితనం :**

"పిసినారితనం విగ్రహారధనతో సమానం" (ఎఫేసీ 5:5., కొలస్సీ 3:5). విగ్రహారాధికుడు నిజ దేవుణ్ణి పూజించడు కాబట్టి దేవుడు విగ్రహారాధికుని ప్రార్థనను ఎలా ఆలకిస్తాడు?

మనం మన సంపాదనను గూర్చి పిసినారిగా ఉంటే మరియు దేవుని పనికి ఇవ్వటానికి వెనకాడితే ప్రార్థనకు సంబంధించిన దేవుని వాగ్దాలను ఎలా స్వంతం చేసుకోగలం ?

**E. దేవుని వాక్యాన్ని నిర్లక్ష్యపరచుట :**

ధర్మ శాస్త్రము వినబడకుండా చెవి తొలగించుకొనువాని ప్రార్థన హేయము సామె 28:9.

దేవుని వాక్యాన్ని చదివి దాన్ని ధ్యానించు వారికి మేలు మరియు సఫలత దొరుకుతుందని వాక్యం చెబుతుంది. (యెహో 1;8; కీర్తన 1:1–3) వాక్యం అనేది మనలో జీర్ణమై రక్తంలోనికి ప్రవేశించినప్పుడు అది మన జీవితానికి మార్గదర్శక సూత్రం అవుతుంది.

**F. దేవుని చిత్తానుసారంగా ప్రార్థించకపోవడం:**

మనం దేవుని చిత్తానికి అనుగుణంగా జీవించనప్పుడు దేవుని చిత్తానుసారంగా ఎలా ప్రార్థించాలో పరిశుద్ధాత్ముడు మనకు బయలు పరచడు. తన చిత్తము ఏమిటో మనం తెలుసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనుడి". రోమా 12:2.

శ్యాముల్ చాడ్విక్ ఇలా వ్రాసాడు. "వినయపూర్వకమైన యేసు అనుచరుడు దేవుని చిత్తాన్ని తప్పక తెలుసుకుంటాడు. దేవుని చిత్తము యొక్క నిశ్చయత కలిగి ఉండటం ప్రతి మానవునికి అనుగ్రహించబడిన ఆధిక్యత. ఇతరుల గురించి ఆలోచించకు, నేరుగా దేవుని వద్దకు వెళ్లి నీ ప్రశ్నలన్నీ దేవుని యెదుట కుమ్మరించు. అప్పుడు తన చిత్తమేంటో ఆయన నీకు స్పష్టంగా తెలియజేస్తాడు. దేవుడు మాట్లాడినప్పుడు, ఆయన మాటలు మనకు స్పష్టముగా అర్థమవుతాయి".

**2. స్వీయ చిత్తం (SELF) :**

స్వీయ చిత్తం కూడా పాపాన్ని కలిగి ఉంటుంది అయినప్పటికీ దీని గురించి ప్రత్యేకముగా చర్చించుకోవలసిన ఆవశ్యకత ఉంది.

సోమరితనం, ఉదాసీనత ఒక స్వీయ చిత్తం – బహుశః ఇవి కూడా ప్రార్థనకు జవాబు రాకపోవడానికి కారణాలై ఉండవచ్చు. ప్రార్థన అనే నాణానికి రెండు వైపులు ఉంటాయి. ఒక వైపు – అడుగుడి మీకివ్వబడును(మత్త 7:7), ఇంకొక వైపు దేవుని అడగనందున మీకేమియు దొరకుట లేదు (యాకో 4:26)

ఏలియాలో సోమరితనం లేదు, ఆయన ఆసక్తి తో ప్రార్థించగా ఆయన అడిగిన దానికి జవాబు దొరికింది (యాకోబు 5:17) యేసు ప్రభువు కూడా ప్రార్థించుటకు

సమయం లేనంత బిజీగా లేడు. ఆయన ఒక ఏకాంత స్థలానికి వెళ్లి తన తండ్రితో కొన్ని గంటలు మాట్లాడేవాడు.

సోమరితనం మరియు బిజీగా ఉండడం మనం పట్టుదలతో ప్రార్థించుటను దూరం చేస్తుంది. (లూకా 11:5-10, 18:1-8)

గర్వం మరియు వేషధారణ కూడా జవాబు అందని ప్రార్థనకు కారణాలు (మత్త 6:5). అందరి మధ్యలో ప్రార్థించడం కంటే ఏకాంతంగా ప్రార్థిస్తే స్వీయ పరిశీలన మరియు జీవితాన్ని సరిచేసుకునే విధంగా ఉంటుంది.

**3. సాతాను (SATAN):**

సాతాను ప్రార్థనను ద్వేషిస్తాడు. సాతానుకు ప్రార్థనా శక్తి తెలుసు కాబట్టి వాడు ప్రార్థనకు భయపడతాడు. ప్రార్థనకు అసలైన భంగం కలిగించేది సాతాను మరియు వాని దూతలు. దానియేలు చేసిన ప్రార్థనకు జవాబును సాతానే భంగపరిచాడు (దాని 10 అధ్యాయం) దానియేలునకు పరలోకం నుండి మూడు వారాలకు ముందే జవాబు వచ్చినప్పటికీ సాతాను ఆటంకపరచడం వలన మూడు వారలా తరవాత జవాబు అందడం జరిగింది. దేవుని నుండి జవాబులను పొందకుండా ఉండుటకు సాతాను వాని దూతలు నిర్విరామంగా ప్రయత్నిస్తూనే ఉంటారు.

దేవుడిచ్చే సర్వాంగ కవచాన్ని ధరించుకుందాం. పరలోకమందు తండ్రి కుడి పార్శ్వమందు ఆసీనుడైన యేసుక్రీస్తు కార్చిన రక్తం ద్వారా దురాత్మ సమూహాలను బంధించి ప్రార్థనలకు జవాబు వచ్చే వరకు ప్రార్థిద్దాం.

**4. దేవుని సార్వభౌమాదికారం :**

మనం హృదయపూర్వకంగా అన్ని నిబంధనలను పాటించినా సరే దానికి జవాబు దొరకలేదంటే మనం తప్పక దేవుని సార్వభౌమాధికారాన్ని తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉన్నది. దేవుని నిర్ణయాన్ని అది అర్థం అయినా కాక పోయినా వినయంతో, సంతోషపూర్వాకంగా స్వీకరించడం కూడా విశ్వాసంలో భాగమే. దేవుడు మనకు ఎంత సమస్యను ఇస్తాడో అదే కొలతగల కృపను ఇస్తాడు. మన తర్కం దీనికి విరుద్దంగా ఉండవచ్చు. ఎందుకంటే మన ఆలోచనల కంటే ఆయన ఆలోచనలు, మన తలంపుల కంటే ఆయన తలంపులు ఎంతో గొప్పవి, అవి మనకందనివి మనం అర్థం చేసుకోలేనివి.

జవాబు పొందని ప్రార్థనల గురించి మన మదిలో ఉన్న ప్రశ్నలకు హెబ్రీ 11:39-40 లో జవాబులు దొరుకుతాయి. వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను, మనము లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము, దేవుడు మన కొరకు మరి శ్రేష్టమైనదానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దానఫలము అనుభవింపలేదు.

దేవునికి యుగ యుగాలకు సంబంధించిన ప్రణాళిక ఉంది. ప్రతి ఒక్కరం ఆయన ప్రణాళికలో భాగమై ఉన్నాము. ఈ ప్రణాళిక యొక్క అంతం ఎలా ఉంటుందో మనకెవరికి తెలియదు. ఒక రోజు మనం ఆ ప్రణాళిక ఫలితాన్ని చూసి దేవుని యొక్క గొప్ప ఆలోచనకు ఆశ్చర్యచకితులమౌతాము.

మనం కొందరు గొప్ప ఆధ్యాత్మిక నాయకుల గురించి ఆలోచిద్దాము. మోషే, ఏలియా లు గొప్ప ప్రార్థనావీరులు అయినప్పటికీ కానానులోకి మోషే ప్రవేశాన్ని దేవుడు అనుమతించలేదు (ద్వితీ 3:23-25) చనిపోవాలని ఏలియా చేసిన ప్రార్థనను కూడా దేవుడు అంగీకరించలేదు (I రాజు 19:4)

డా. చాడ్విక్ ఏమంటారంటే "లేదు" అనేది దేవుని చివరి సమాధానం కాదు. రూపాంతర కొండ పైన యేసుక్రీస్తు తో పాటు మోషే కూడా ఉన్నాడు. ఆయన జీవించిన కాలంలో కానానులోకి వెళ్ళలేకున్నా యేసుక్రీస్తుతో పాటు ఆయన కానానులో రూపాంతర కొండపై ఉన్నాడు. ఏలియా దేవుని చిత్త ప్రకారం పరలోకానికి కొనిపోబడ్డాడు. ప్రార్థనకు దేవుని జవాబు మనం ఊహించిన దానికంటే ఎంతో అద్భుతమైనది.

**ముగింపు :**

ప్రార్థన జీవితం యొక్క అతి పెద్ద లోపం ఏమిటంటే మనం ఊహించినట్టు ప్రార్థనలకు జవాబు రాకపోవటం. "నేను సరిగా ప్రార్థన చేయటం లేదేమో" అనే తలంపు తో నిస్పృహలోకి వెళ్ళిపోయి పట్టుదలతో ప్రార్థించం పై విషయాలన్నిటిని పరిశీలించినట్లయితే ఆలస్యమౌతున్న ప్రార్థనలకు కారణాలు ఉంటాయని, మన ఆత్మలకు అనేక ఆశీర్వాదాలు దాగి ఉన్నాయనేది అర్థం అవుతుంది. మన ప్రార్థనలు బలమైనవిగా హృదయ పూర్వకమైనవిగా ఉండాలి. మన యొక్క బలహీన విశ్వాసం బలపరచబడుటకు త్వరగా జవాబులు రాని ప్రార్థనల గుండా దేవుడు తీసుకువెళతాడు. మన ప్రార్థనలకు జవాబులు ఆలస్యమౌతున్నాయి అంటే దాని వెనుక గొప్ప ఆశీర్వాదం దాగి ఉన్నదని గుర్తించాలి. "నిరంతరం ప్రార్థించాలి", "యెడతెగక ప్రార్థన చేయాలి"తద్వారా ఊహించని ఆశీర్వాదాలు పొందగలం.

ఇప్పుడు మనకు స్పష్టముగా అర్థం అవుతున్నదేమిటంటే దేవుడు ప్రతి ప్రార్థనకు అవును అని జవాబు ఇవ్వడు. అయితే మనం పట్టుదలతో చేసిన ప్రార్థనకు జవాబు "కాదు" అని వచ్చినప్పటికీ దానిని అంగీకరించేంతగా ఆధ్యాత్మికంగా మనం ఎదగాలని మన వైపు దేవుడు ఎంతో మృదువుగా చూస్తున్నాడు.

ప్రార్థనకు జవాబులు ఆలస్యం అయితే మనము విశ్వాసంతో వేచి ఉండగలమా? ఆసక్తితో చేస్తున్న ప్రార్థనకు జవాబు "కాదు" అంటే విశ్వాసంతో అంగీకరించగాలమా?

దేవుడు మనలోని ప్రతి ఒక్కరిని అనేక విషయాలను నేర్చుకునేట్టుగా బలపరచును గాక. ప్రార్థనలకు ఆలస్య సమాధానాల గురించి సంపూర్తిగా అవగాహనలోకి నడిపించును గాక. **- సహో. ఇ.జే. మోజస్,**
గ్రాడ్యుయేట్, మహబూబ్ నగర్.



# DO YOU HAVE MILD COLD AND FEVER?

**1. What is mild cold and fever? What are its causes?**

A. The germs that causes simple cold and fever are called viruses. Viruses cannot be seen by human/naked eve. It spreads from a person who has cold and fever to others through air/ droplets.

**2. What are the difficulties due to mild cold and fever?**

- Running nose, sneezing
- Sore throat
- Mild cough
- Body pain
- Fever

Our body can normally fight against the viruses that causes mild cold and fever, and you will feel better within 3 to 4 days.

**3. What should we do when we get mild cold and fever?**

- Rest is needed
- For fever and body pain, Paracetamol or syrup can be taken 3 times daily
- If the fever and body pain is not high, Paracetamol may not be necessary
- For runny nose and cough, you can contact the health workers to get medicines or syrup.
- You need to take plenty of water
- Nutritious food can be given to children with mild cold and fever. If there is less appetite small quantities can be given 6 to 7 times daily
- Eucalyptus oil or vicks vaporub can be used. No need of injection. Many people take
- Many doctors prescribe injection which is not needed. Since people believe that injection can only make them better, doctors wrongly prescribe injections to make more money.
- High dose medicines are not needed like amoxyline, tetracycline for common cold.
- Since high of dose or strong medicines are being used for treating mild cold and fever, these poweful medicines may not work when you are very sick and that is when you are in need of them.

**4. When should you approach or consult the doctor/physician?**

1) Children

- When there is breathlessness or difficulty in breathing
- When the child is unable to breast feed or eat food
- Urine output is very less
- Ear pain or ear secretion

\- Take them to the doctor immediately

2) Adults


- Chest pain while breathing
- Very high fever and unable to get up and stand
- No improvement even after 4 days and If he/she is very worried for any other reason

**- Consult a doctor.**

*Collection from Missionary upholders Trust health tips.*

**PUZZLE**

# జులై '19 పజిల్ - యోవేలు (1-3 అధ్యాయాలు)



**అడ్డం:**

3. సాధారణంగా దేవుడు ఇశ్రాయేలీయులను శిక్షించడానికి కారణం ఏమిటి?
6. దేవుడు అన్యజనులను ఏ లోయలో తీర్పు తీర్చును?
8. దేవుని అనుగ్రహం కొరకు ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠించవలసినది ఏమిటి?
10. యోవేలు ప్రవక్త యొక్క తండ్రి పేరేమిటి?

**నిలువు:**

1. యెహోవాదినము దేనివంటి భయంకరమైన దినము?
2. యెహోవాదినము గురించి ఏ విధంగా చెప్పాలి?
4. 'యోవేలు' అనగా అర్థమేమి?
5. యోవేలు రెండవ అధ్యాయంలోని ప్రవచనాన్ని నూతననిబంధనలో ప్రస్తావించిన యేసుక్రీస్తు శిష్యుడెవరు?
7. యోవేలు గ్రంథంలో ప్రస్తావించబడిన నాలుగు రకాల తెగుళ్ళలో ఒక తెగులు దేనిద్వారా వస్తుంది?
9. మేతస్థలములు లేక దేవునికి మొఱ్ఱపెట్టుచున్నవి ఏమిటి?

**- సహోదరి త్రివేణి శ్రీను, రామాంతాపూర్**

## జూన్ '19 పజిల్ జవాబులు

**నిలువు**

1. కిర్యత్సేఫెరు
2. అర్బా
4. అహరోను
5. మహలా
8. మాయకాతీయులు
9. కనానీయులు

**అడ్డం**

2. అక్సా
3. కిర్యతర్బా
6. హమోరు
7. అహీమాను
10. అనాకీయుడు
11. కెనెజీయుడు

**విజేతలు**

1. రాణి జగదీష్, మిర్యాలగూడ
2. ప్రియా శశికిరణ్, యల్.బి. నగర్
3. శ్యామల అమర్, నాచారం జోన్
4. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి
5. సుధాకర్, సిద్ధిపేట
6. పార్వతి సాంబిరెడ్డి, సంగారెడ్డి
7. ప్రశాంతి వేణు, వరంగల్
8. టి.బి. ఫ్రాంక్లిన్, నాచారం జోన్


You're Cordially Invited to....

**UESI-TS State Level Treasures Conference-2019**

**What:** Treasures Conference-2019

**When:** 24th &25th August 2019

**Where:** UESI-TS Study Centre, Jinnaram

**Why:** To know the prayer & Faith and Faithfulness of Treasurer


Our Faith Policy, In & Out of UESI-TS

To whom: Every EU & EGF Treasurer

Note: Please Encourage/Motivate your local EU/EGF Treasurer

**Pray...Prepare...Participate**


**joke box**



# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

## *How much is your Stewardship Quotient ? (1 Peter 4:10)*

క్రీస్తు నామములో సభ్యులందరికి శుభములు

సభ్యులందరూ వారి వారి ఇయు/ఇజిఎఫ్ పరిచర్యలో ఈ సంవత్సరమునకు గాను ఎంతో సిద్ధపాటును కలిగి ప్రార్థనా పూర్వకముగా ముందుకు వెళ్లడానికి సంసిద్ధులు అవుతున్నారు అని నా నమ్మకం. పరిచర్య పరంగా 1:50:5:2 అని goals పెట్టుకొని పనిచేస్తాము. అలానే ఆర్థిక అవసరాలను meet అయ్యే విషయములోను ఆర్థిక పరంగా కూడా ఒక goal పెట్టుకొని పనిచేయడము ఈ రోజుల్లో ఎంతో అవసరము. అందరికీ తెలిసిన విధముగా మన రాష్ట్ర బడ్జెట్ 10% పెరిగింది, దీనికి అనుగుణంగా మన లోకల్ ఇయు/ఇజిఎఫ్ అన్నీ కూడా ప్రార్థన పూర్వకముగా ముందుకు రావాలని మనవి. ఇప్పటికీ 2,30,000/–లోటు బడ్జెట్‌తో ముందుకు వెళుతున్నాము. ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజులలె మన స్టాఫ్‌కి జీతాలు ఇవ్వడం కూడా కష్టమవుతుంది అని చెప్పడానికి చింతిస్తున్నాను.

సాంకేతికముగా ఎంతో అభివృద్ధి చూస్తున్న ఈ రోజుల్లో ఒక వ్యక్తి యొక్క శక్తి, సామర్థ్యాలు తెలపడానికి, Intelligence Quotient (IQ), Emotional Quotient (EQ) అని చాలా కొలతలు ఉన్నాయి. అదే విధముగా గొప్ప దేవుడు మనలని గొప్ప గృహ నిర్వాహకులుగా వుండాలి అని చెప్తున్నప్పుడు, ఒక వేళ దీని విషయములో Stewardship Quotient ఎంత అని మనలను మనము check చేసుకుంటే out of 10 మన Ranking ఎంత వుంటుంది ? Prof. Enoch గారైతే నాకు తెలిసి 10 out of 10 వస్తాయేమో. ఆయన తనకి వచ్చిన జీతములో మొదటి మూడు రోజులలోనే పరిచర్య కొరకు వాడి, తన అనుదిన అవసరాలకు దేవుని వైపు చూసేవారు. మనకి వచ్చిన రాబడిలో మనమెంత వాడుకోవచ్చు అనే సూత్రాన్ని చాలా చక్కగా మన పూర్వీకులు పాటించి మంచి గృహ నిర్వాహకత్వము చూపించారు. మనము కూడా మన యొక్క Stewardship Quotientని అభివృద్ధి పరచుకొని తరువాతి తరానికి మంచి మాదిరి చూపుదాము.

### స్తుతించండి :

– నూతన బడ్జెట్‌ను టియస్ కౌన్సిల్ నందు ఆమోదించినందులకు – మన స్టాఫ్‌కు సకాలములో జీతము ఇవ్వగలిగినందులకు – రెండవ స్లాబ్ నిర్మాణము పూర్తి కాగలిగినందులకు

### ప్రార్థించండి :

– పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా అన్నీ ఇయు, ఇజిఎఫ్‌లు స్పందించునట్లు.

– ఆగస్టు 2019లో జరుగనున్న ట్రెజరర్స్ కాన్ఫరెన్స్ దేవునికి మహిమకరంగా జరుగునట్లు.

– స్టడీ సెంటర్ నిర్మాణ పనులకు కావలసిన ఆర్థికావసరాల కొరకు.

– 2,30,000/– లోటు భర్తీ అగుటకు ప్రార్థించండి.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. June'19 | | | |
|---|---|---|---|
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,00,192 | Field Staff Salaries | 4,59,332 |
| Staff Support | 43,500 | Office Staff Salaries | 55,477 |
| | | Health Insurance | 52,120 |
| Deficit | 2,30,507 | Office Rent | 12,800 |
| | | Repairs & Maintenance | 18,203 |
| | | LOP & Senior Advisor and Staff Conf.'19 | 35,960 |
| | | UESI | 25,000 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 96,307 |
| **Total** | **7,74,199** | **Total** | **7,74,199** |

# సేవా నాయకుని లేఖ



**ఆంధ్రప్రదేశ్ సౌవార్తిక సమాఖ్యల ప్రార్థనా పత్రిక 1968–1969**

"ప్రియమైన ప్రార్థనా భాగస్వామీ,

మన ప్రభువు నామంలో మీకు శుభములు. స్తుతికి, ప్రార్థనకు తగిన కొన్ని విషయాలు మీతో పంచుకోవడానికి నాకు నిజంగా సంతోషంగా వుంది. ఈ పత్రికలోని సమాచారాన్ని మీకు అందించటానికి నేనెంతో సమయాన్ని, ధనాన్ని వెచ్చించాను. కాబట్టి ఈ పత్రిక చెత్తకుండీలో వేయటానికి కాదు, పట్టుదలతో ప్రార్థించడానికి....."

"మీలో ఒకడును క్రీస్తు యేసు దాసుడునైన ఎపఫ్రా మీకు వందనములు చెప్పుచున్నాడు : మీరు సంపూర్ణులును, ప్రతి విషయములో దేవుని చిత్తమును గూర్చి సంపూర్ణాత్మ నిశ్చయత గలవారునై నిలకడగా వుండవలెనని ఇతడెల్లపుడును మీ కొరకు తన ప్రార్థనలలో పోరాడుచున్నాడు" (కొలస్సీ 4:12).

వైజాగ్ నగరంలోని విద్యార్థుల సంఖ్య సుమారుగా 5000. మిస్టర్ కె.ఎస్. (ఎం.ఎ. ఫైనల్) విద్యార్థుల మధ్య ప్రభువు కొరకు సాక్షిగా పనిచేస్తున్నాడు. దయచేసి ఇతని కొరకు ప్రార్థించండి. యూనివర్సిటీ విద్యార్థులు కొంతమంది వారానికొక్కసారి ప్రభువు సన్నిధిలో సమావేశమవుతున్నారు. కాగా ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరు ప్రభువులో బలపడాలని ప్రార్థించండి.

మిస్సెస్ డబ్ల్యు. ఆయా లేడీస్ హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్ నిర్వహిస్తున్నారు. ఈ బైబిల్ స్టడీస్‌కు అనేకమంది హాజరై ప్రభువును తెలుసుకొనేలా ప్రార్థించండి.

దేవుని చిత్తమైతే వైజాగ్‌లో ఓ సౌవార్తిక శిబిరాన్ని నిర్వహించాలని తలస్తున్నాం. దీని కొరకు ప్రార్థించండి.

నగరంలో విద్యార్థుల, గ్రాడ్యుయేట్‌ల నాయకత్వం వృద్ధి చెందాలని ప్రభువు నడుగుదాం. గ్రాడ్యుయేట్ హెల్పర్స్ అవసరత ఎంతో వుంది.

"ఆంధ్రాలో సువార్త అందని ప్రాంతాలెన్నో వున్నాయి. ప్రత్యేకించి నెల్లూరు, కడప, అనంతపూర్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, మెదక్, నిజమాబాద్ మరియు ఆదిలాబాద్ జిల్లాలకు సువార్తను అందించాల్సి వుంది. కాగా ఈ ప్రాంతాల్లో విద్యార్థుల, గ్రాడ్యుయేట్‌ల నాయకత్వాన్ని ప్రభువు వృద్ధిపరిచేలా ప్రార్థించండి.

విశ్వాసులైన గ్రాడ్యుయేట్‌లు కొందరు ప్రభువు మహిమార్థం ఈ ప్రాంతాలకు వలస వెళ్ళేలా ప్రార్థించండి.

ఆయనలో,

**జోసఫ్ అభిషేకరావు.**

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.